# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 209 | శుక్రవారం 20 –12 –2024 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in




# ఏ1గా కేటీఆర్..

- ఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారంలో కేటీఆర్‌పై కేసు నమోదు..
- ఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారంలో కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు
- కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై కేసు
- ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్
- ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిధుల దుర్వినియోగం వ్యవహారంలో కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో కేటీఆర్ ను ఏ1గా పేర్కొంది. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిపై కేసులు నమోదు చేసింది. కేటీఆర్ పై 4 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. 13 (1) A, 13 (2) పీసీ యాక్ట్, 409, 120B కింద కేసు నమోదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని అభియోగాలు మోపారు. ఆర్‌బిఐ గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా ఎఫ్ఈవో కంపెనీకి రూ.45 కోట్లు హెచ్ఎండీఏ చెల్లించిందని కేసులు పెట్టారు. కేబినెట్ అనుమతి, ఫైనాన్స్ క్లియరెన్స్ లేకుండానే నిధులు చెల్లించినట్టు కేటీఆర్‌పై అభియోగాలు మోపపడ్డాయి. కేటీఆర్ ఆదేశాలతోనే అధికార దుర్వినియోగానికి పాల్పడినట్టు ఏసీబీ అభియోగాలు మోపింది. ఐఏఎస్ అరవింద్‌కుమార్.. ఓ విదేశీ కంపెనీకి ఇండియన్ కరెన్సీని ఎలాంటి అనుమతి లేకుండా చెల్లించడంపై అప్పటి తెలంగాణ ప్రభుత్వానికి రూ.8కోట్ల ఫైన్ వేసింది ఆర్బీఐ.. అధికారంలోకి వచ్చాక ఆర్‌బిఐ కి రూ.8 కోట్లు చెల్లించింది కాంగ్రెస్ ప్రభుత్వం.. అయితే, కేబినెట్ అనుమతి లేకుండా సొంత నిర్ణయం తీసుకున్నారని కేటీఆర్‌పై కుట్ర, చీటింగ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.కేటీఆర్ పై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో కీలక అంశాలు బయటపడ్డాయి. నిన్న సాయంత్రం ఏసీబీకి 5:30కు ఫిర్యాదు అందింది. ప్రిన్సిపాల్ సెక్రటరీ ఐఏఎస్ అధికారి దాన కిషోర్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అరవింద్ కుమార్,ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి ఏసీబీ కేసు నమోదు చేశారు. ప్రభుత్వం విచారణ చేయగా అవకతవకలు బయటపడ్డాయి. ప్రభుత్వ నిధులు రూ. 54 కోట్ల 88లక్షల 87 వేల 043 అక్రమ బదిలీలు అయినట్లు గుర్తించింది. యూకేకి చెందిన ఎఫ్ఈఓ ఫార్ములా ఈ ఆపరేషన్ లిమిటెడ్ కంపెనీకి.. రెండు విడతల్లో చెల్లింపు చేసినట్లు గుర్తించారు. మొదట 3/10/2023న 22కోట్ల 69లక్షల 63వేల 125, రెండవ విడత 11/10/2023 న 23కోట్ల 01 లక్షల 97వేల 500 బదిలీ అయినట్లు గుర్తించారు. హిమాయత్ నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుండి బదిలీ అయ్యాయి. విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారం పడింది. రూ. 8 కోట్ల 6 లక్షల 75వేల 404 అదనపు పన్ను భారం పడింది. రూ. 10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థిక శాక అనుమతి అవసరం ఉంటుంది. సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులను మళ్లించారు.



# హరీశ్ మీ హోదా ఏంటి?

- హరీశ్ రావు బీఆర్ఎస్‌కు డిప్యూటీ లీడరా ? ఎమ్మెల్యేనా?
- కోమటిరెడ్డి, హరీశ్ మధ్య వాడీవేడి సంభాషణ
- ఏడాదిగా సభకు రాకపోవడం తెలంగాణ ప్రజలను అవమానపరచడమే

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**


శాసనసభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మధ్య వాడీవేడి సంభాషణ జరిగింది. క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి.. మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని హరీశ్ రావు ప్రశ్నించారు. మంత్రులే ప్రశ్నలు అడిగితే.. ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందన్నారు. అందుకు కోమటిరెడ్డి ఘాటుగా స్పందించారు. హరీశ్ రావు బీఆర్ఎస్‌కు డిప్యూటీ లీడరా?, ఎమ్మెల్యేనా?.. ఏ హోదాతో మాట్లాడుతున్నారు?, ఆయనకు ప్రశ్నించే హక్కు లేదన్నారు. ప్రతిపక్ష నేత ఏడాదిగా సభకు రాకపోవడం తెలంగాణ ప్రజలను అవమానపరచడమే అని కోమటిరెడ్డి అన్నారు.క్వశ్చన్ అవర్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... 'నల్గొండ జిల్లాలోని ప్రజలు ఓ వైపు ఫ్లోరైడ్, మరోవైపు మూసీ మురుగు నీటితో ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 70 శాతం పూర్తి చేసిన ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఈ 10 ఏళ్లలో రూ.7లక్షల కోట్ల అప్పు చేసినా.. ప్రాజెక్టును మాత్రం పూర్తిచేయలేదదు. కాంగ్రెస్ ప్రభుత్వం గంధమల్ల రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 40 లక్షల మంది జీవితాలను కాపాడాలని జలవనరుల శాఖ మంత్రి (ఉత్తమ్ కుమార్ రెడ్డి)ను కోరుతున్నా. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు అందరూ నల్గొండ జిల్లాకు

మిగతా 2లో

# దోచుకోవడానికే మూసీ ప్రాజెక్ట్ చేపట్టినట్లుంది

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపణ

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



పేద ప్రజల పొట్ట కొట్టి పెద్దలకు పంచడమే మూసీ ప్రాజెక్ట్ లక్ష్యంగా కనిపిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. శాసనమండలి మీడియా పాయింట్ దగ్గర కవిత మీడియాతో మాట్లాడారు. మూసీ ప్రాజెక్టు చిన్న భాగానికే రూ.4100 కోట్లు అయితే మొత్తం ప్రాజెక్ట్‌కు ఎంత అవుతుంది...? అని నిలదీశారు. ప్రిలిమినరి ప్రాజెక్టు రిపోర్ట్ ప్రకారం.. మూసీ ప్రాజెక్ట్ కమర్షియలైజేషన్ కోసమే చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా డబ్బులు సంపాదించే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు స్పష్టంగా కనిపిస్తుందన్నారు.

శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటానికి మూసీ ప్రాజెక్ట్‌పై వరల్డ్ బ్యాంక్ రుణాలపై స్పష్టం చేశారన్నారు. రేవంత్ సర్కార్.. ప్రపంచ బ్యాంక్ ముందు మోకరిల్లినట్లుగా ఒప్పుకున్నారని తెలుస్తుందన్నారు. ప్రివిలేజ్ మోషన్‌కి మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం చెప్పారని.. కేవలం సివారేజ్ లైన్ కోసం రూ.4100 కావాలని అడిగినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. కానీ ప్రిలిమినరి ప్రాజెక్టు రిపోర్ట్‌లో ఏముందో చెప్పేందుకు మాత్రం దాచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. శ్రీధర్‌బాబు గారడీ మాటలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

# తెచ్చిన అప్పుల కంటే కట్టిన చెల్లింపులే ఎక్కువ..

- అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశాం
- మొత్తం అప్ప రూ.6లక్షల 71 వేల కోట్లు
- అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారు
- ఉన్నవి లేనట్టు, లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్‌రావుకు వెన్నతో పెట్టిన విద్య- భట్టి విక్రమార్క




**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని

మిగతా 2లో


# రేవంత్‌కు నరేందర్ రెడ్డి సవాల్

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సవాల్ చేశారు. గురువారం జైలు నుంచి విడుదలయ్యాక తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే కొడంగల్ లో గ్రామ సభ ఏర్పాటు చేయాలని సవాల్ చేశారు. హామీల అమలుపై గ్రామసభలోనే చర్చిద్దామని పిలుపునిచ్చారు. ప్రజలను, రైతులను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు.
కాంగ్రెస్ ప్రభుత్వా

మిగతా 2లో



# 'కాళేశ్వరం'పై విచారణ..

- స్మితా సభర్వాల్‌ను ప్రశ్నించిన పీసీ ఘోష్ కమిషన్

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో భాగంగా ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌ల నిర్మాణ అనుమతులపై ప్రశ్నలు అడిగింది. క్యాబినెట్ అనుమతి లేకుండానే జీవోలు వచ్చాయా అని ప్రశ్నించింది. కమిషన్ ప్రశ్నలకు స్మితా సభర్వాల్ తెలియదని

మిగతా 2లో



# పుస్తకాల్లో దొరికేదే నిజమైన సమాచారం

- ఎన్టీఆర్ స్టేడియంలో 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను ప్రారంభం
- సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రులు జూపల్లి, పొన్నం
- బుక్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన బుక్ స్టాల్స్‌ను సందర్శించిన సీఎం.

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**

ఎన్టీఆర్ స్టేడియంలో 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు బుక్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బుక్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన బుక్ స్టాల్స్‌ను సందర్శించారు. అనంతతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అశోక్ నగర్‌లో చిన్న స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ బుక్ ఫెయిర్.. ఈ రోజు ఈ స్థాయికి చేరినదుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు చేరువ కావాల్సిన పనిలో తప్పకుండా కృషి చేస్తామని తెలిపారు. ఇక్కడ

మిగతా 2లో

# అమిత్ షా రాజీనామా చేయాలి

- పీసీసీ చీఫ్‌మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్

**హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:**



అంబేద్కర్‌ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనమన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం తపించే కాంగ్రెస్.. లక్షలు, కోట్లు సార్లు అయినా డా.అంబేద్కర్ పేరు తలుస్తునే ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అమిత్‌షాపై చర్యలు తీసుకునేంతవరకూ కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఇప్పటికే బీజేపీపై పోరాడుతున్న కాంగ్రెస్...ఇప్పుడు అంబేద్కర్‌కు జరిగిన అవమానానికి వ్యతిరేకంగా కూడా నిరసనలు తెలుపుతుందన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం అని పీసీసీ చీఫ్‌మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు...దళిత, గిరిజన, బీసీ,

మిగతా 2లో

# రేవంత్‌కు నరేందర్ రెడ్డి సవాల్

మొదటి పేజీ తరువాయి



నికి, సీఎం రేవంత్ రెడ్డికి మాటలు చెప్పడం తప్ప.. చేతలు ఏం ఉండవని ఎద్దేవా చేశారు. హామీల అమలుపై ప్రజల దృష్టిని మరల్చేందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి కక్ష సాధింపులకు పోకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నాపై తప్పుడు కేసు పెట్టడమే కాకుండా కేటీఆర్‌ను కూడా ఇన్వాల్వ్ చేశారని సీరియస్ అయ్యారు. కాగా, అంతకుముందు చర్లపల్లి జైలు నుంచి పట్నం నరేందర్‌రెడ్డి విడుదల అయ్యారు.

# అమిత్ షా రాజీనామా చేయాలి

మొదటి పేజీ తరువాయి



మైనార్టీ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు భారత రాజ్యాంగానికి ఘోర అవమానం అని మహేష్‌కుమార్ గౌడ్ వెల్లడించారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్ర చేస్తుందని మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. బీజేపీ రాజ్యాంగ నిర్మాతను ప్రతి సారి హేళన చేస్తోందన్నారు. ఇక అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ స్టాండ్ ఏమిటో స్పష్టంగా చెప్పాలని పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. రూ. 100 కోట్లను రీ ఫండ్ చేశామని, చట్టబద్ధంగా చేసే ఏ ఒక్క పనికి ఆటంకం ఉండదని రాహుల్ కూడా చెప్పారని గుర్తు చేశారు. అదానీకి వ్యతిరేకంగా మాట్లాడే ధైర్యం బీఆర్ఎస్‌కు లేదన్నారు. రాజ్యసభలో అదానీ తప్పిదాలపై మాట్లాడాలని బీఆర్ఎస్ ఎంపీలకు మహేష్‌కుమార్ గౌడ్ సూచించారు.



# పతనం మొదలైంది.. రోజులు లెక్క బెట్టుకోండి

- బీఎస్పీ నేత శేఖర్ వార్నింగ్ కేంద్ర హోంశాఖ

మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అంబేద్కరిస్టులను మరింత రెచ్చగొట్టినట్లయిందని బీఎస్పీ స్టేట్ చీఫ్ మంద ప్రభాకర్ మండిపడ్డారు. బీజేపీని పతనం చేసే వరకు అంబేద్కరిస్టులు ఊరుకోబోరని హెచ్చరించారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ నాయకులు తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర కార్యాలయం నుంచి ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ వందల ఏండ్ల దేశ బానిసత్వాన్ని చెరిపేసిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అలాంటి వ్యక్తిపై అమిత్ షా.. చిల్లర, జుగుప్సాకర వ్యాఖ్యలు దుర్మార్గమని ఫైరయ్యారు. అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని, లేదంటే, బహుజనుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. అనంతరం బీఎస్పీ స్టేట్ కోఆర్డినేటర్ ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇక రోజులు లెక్కపెట్టుకోవాల్సిందేనని ప్రభాకర్ హెచ్చరించారుఅంబేద్కర్‌ను అవమానించడంతోనే బీజేపీ పథనం ప్రారంభమైందని ప్రభాకర్ పేర్కొన్నారు. బీజేపీ తన పతనాన్ని కోరి తెచ్చుకుందని ఫైరయ్యారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాను బీజేపీ అమలు చేస్తోందని, మనువాద భావజాలం దేశంలో జడలు విప్పిందని విమర్శలు చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే అమిత్ షా మంత్రి అయ్యారని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని ఇబ్రాం శేఖర్ డిమాండ్ చేశారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని, లేదంటే ఆయన్ను బీఎస్పీ ఎన్నటికీ వదిలిపెట్టబోదని, అందరికీ రాజకీయంగా ఘోరీ కడతామని ప్రభాకర్ హెచ్చరించారు.

# అసెంబ్లీలో మాటల యుద్ధం.. స్పీకర్ క్షమాపణ ఎందుకు చెబుతారు?

- మంత్రి శ్రీధర్‌బాబు



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. సభ కార్యకలాపాలపై సభ్యులకు సరిగ్గా సమాచారం ఇవ్వట్లేదని విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. శాసనసభ నడుపుతున్న తీరుపై విపక్షాలు ఆక్షేపించాయి. సమాచారం లేకుండా ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విమర్శించాయి. శాసనసభ నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్.. స్పీకర్ దృష్టికి తెచ్చారు. శాసనసభ నడిపే తీరు ఇది కాదని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడతారని భాజపా పక్షనేత మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో విపక్ష, అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి.. సభలో గందరగోళం నెలకొంది.

విపక్ష సభ్యుల విమర్శలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. సభ నిర్వహణలో కొంత సమాచార లోపం జరిగింది... దీనికే స్పీకర్ సారీ చెబుతారా? అని మండిపడ్డారు. స్పీకర్ కార్యాలయం తీసుకునే నిర్ణయాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపాటి సమాచార లోపానికి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ''హరీశ్‌రావు, అక్బరుద్దీన్.. ఇద్దరూ సీనియర్ సభ్యులు. సమాచార లోపం జరిగిందని మేమే చెబుతున్నాం. అయినా క్షమాపణ చెప్పాలంటున్నారు. వారు ఏదైనా చెప్పాలనుకుంటే రిక్వెస్ట్ చేయాలి. అంతేకానీ హుకుం జారీ చేయొద్దు. తప్పు చేస్తే తప్పకుండా క్షమాపణ చెబుతాం. ఎంతో ముఖ్యమైన అంశంపై సభలో చర్చ కొనసాగుతుండగా.. చర్చను పక్కదారి పట్టించేందుకే ఇదంతా చేస్తున్నారు. సభ సజావుగా జరగాలని భారాస నేతలు భావించడం లేదు. ప్రభుత్వ పరంగా ఏదైనా పొరపాటు జరిగితే శాసనసభ వ్యవహారాల మంత్రిగా నేను బాధ్యత తీసుకుంటా.. జవాబుదారీగా ఉంటా. అంతేకానీ స్పీకర్ క్షమాపణ చెప్పాలంటే.. ఎలా సాధ్యం అవుతుంది'' అని శ్రీధర్‌బాబు అన్నారు.

# హరీశ్ మీ హోదా ఏంటి?

మొదటి పేజీ తరువాయి

అండగా నిలబడ్డారు. వారికి నా ధన్యవాదాలు' అని అన్నారు.ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ సభలో ఒక మంత్రి లేచి.. మరో మంత్రిని ప్రశ్నించే పరిస్థితి ఉండకూడదన్నారు. ఇలా ప్రశ్నలు అడిగేందుకు అవకాశమిస్తే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందని, కొత్త సంస్కృతిని సభలో తీసుకురావద్దని స్పీకర్ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కోరారు. ఉమ్మడి రాష్ట్రాన్ని ఎక్కువకాలం పాలించింది కాంగ్రెస్ పార్టీనే అని, తమ ప్రభుత్వ హయాంలో ఎస్సారెస్పీ స్టేజ్ 2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు అందించామని హరీశ్ రావు చెప్పారు. దీనిపై చర్చ పెట్టండి.. ఎవరేం చేశారో చర్చిద్దామని సవాల్ విసిరారు. గతంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారని, ఆయన హయాంలోనే మూసీ ఈవిధంగా తయారైందని హరీశ్‌రావు సెటైర్లు వేశారు.అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. హరీశ్ రావు బీఆర్ఎస్‌కు డిప్యూటీ లీడరా?, ఎమ్మెల్యేనా?.. ఏ హోదాతో మాట్లాడుతున్నారు?, ఆయనకు ప్రశ్నించే హక్కు లేదన్నారు. ప్రతిపక్ష నేత ఏడాదిగా సభకు రాకపోవడం తెలంగాణ ప్రజలను అవమానపరచడమేనన్నారు. నల్గొండ ప్రజల కడుపులో ఆవేదన ఎలా ఉంటుందో తాను చెప్పానని.. డబ్బున్న వాళ్లు హైదరాబాద్ వచ్చారని, లేని వాళ్లు అక్కడ ఇబ్బందులు పడుతున్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హరీశ్ రావు ఒక్కసారీ ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్దకు రాలేదని.. ఆయనకు నల్గొండ గురించి, తన గురించి మాట్లాడే హక్కు లేదని కోమటిరెడ్డి ఫైర్ అయ్యారు.



# తెచ్చిన అప్పుల కంటే కట్టిన చెల్లింపులే ఎక్కువ..


మొదటి పేజీ తరువాయి



పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు.బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ .40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం..రూ. 26వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే...కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్లు భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్‌రావు చెప్తున్న వివరాలు...ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాలలోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# 'కాళేశ్వరం'పై విచారణ.

మొదటి పేజీ తరువాయి



సమాధానమిచ్చారు.

కమిషన్ ముందు హాజరైన సోమేశ్ కుమార్

మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌ల అనుమతులకు సంబంధించి ఆయన్ను ప్రశ్నలు అడిగారు. తాను బాధ్యతలు స్వీకరించక ముందే బ్యారేజ్‌ల నిర్మాణం పూర్తయిందని సోమేశ్ కుమార్ బదులిచ్చారు. వాటి అనుమతులు, క్యాబినెట్ తీర్మానాల గురించి తనకు తెలియదన్నారు. ఇతర శాఖల గురించి ఆయన ప్రస్తావించగా... కేవలం బ్యారేజ్‌ల గురించి మాత్రమే చెప్పాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సూచించింది.



# ఓఆర్ఆర్ టెండర్‌పై సిట్ విచారణకు సీఎం ఆదేశం

- ఓఆర్ఆర్ టెండర్‌పై సిట్ విచారణకు సీఎం ఆదేశం
- హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశించినట్లు వెల్లడి

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు.

వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు.

**హరీశ్‌రావు..**

ఓఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.



# పుస్తకాల్లో దొరికేదే నిజమైన సమాచారం

మొదటి పేజీ తరువాయి

చాలా పుస్తకాలతో ఎంతో విజ్ఞానం ఉంది.. ఇప్పుడు ఉన్న జనరేషన్ కేవలం గూగుల్ పైనే ఆధారపడుతున్నారు.. గూగుల్‌లో చెప్పేదే నిజం అనుకుంటారు.. కానీ పుస్తకాల్లో దొరికేదే నిజమైన సమాచారం అని సీఎం తెలిపారు. వారిని వారు గొప్పగా చూపించుకోవడానికి చరిత్రను మార్చి పెట్టుకోవడం గత 10 సంవత్సరాలు చూశాం.. ఈ పుస్తక ప్రదర్శన కోసం అవసరమైన భవనం ఏర్పాటుకు తన సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. అందుకు అవసరమైన విషయాలను ప్రొఫెసర్ కోదండరాం పరిశీలించాలని కోరుతున్నానని సీఎం అన్నారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. పుస్తకాలు లేని గది ఆత్మ లేని శరీరం వంటిదని అన్నారు. నేటి సమాజంలో పుస్తకాలు పఠనం తగ్గింది.. చైతన్యం పరిజ్ఞానం కలిగించేది చదువు.. ప్రతి ఒక్కరూ కూడా పుస్తక పఠనం చేయడం అవసరం అని మంత్రి తెలిపారు. ఇక్కడ ఇంత పెద్ద పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఒక పుస్తకం కొనడానికి ఎక్కడెక్కడో తిరగాల్సి వస్తుంది.. కానీ అందరికీ అవసరమైన పుస్తకాలు ఇక్కడ లభిస్తాయి కాబట్టి అందరూ వినియోగించాలని చెప్పారు. ఈ పుస్తక ప్రదర్శన జాతీయ స్థాయికి చేరాలని మంత్రి పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఉన్న విద్యార్థులు ఇక్కడికి వచ్చి ఈ పుస్తకాలను చదవాలని అన్నారు. ఎక్కడో సుల్తాన్ బజార్‌లో తిరిగితే విద్య రాదు.. ఈ బుక్ ఫెయిర్ అందరూ వినియోగించాలని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ బుక్ ఫెయిర్ మరింత పెద్దగా ఏర్పాటుకు ముఖ్యమంత్రి సహకారంతో ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.



# ఏలేటి v/s ఓవైసీ..

- ఢీ అంటే ఢీ అంటూ
- పరస్పరం ఘాటు విమర్శలు

హైదరాబాద్ ,తెలంగాణ ముచ్చట్లు:

అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గురువారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మధ్య మాటలు తూటాలు పేలాయి. ఢీ అంటే ఢీ అంటూ పరస్పరం ఘాటు విమర్శలు చేసుకున్నారు. ఓవైసీకి చెందిన స్కూళ్లు, కాలేజీలు చెరువులో కట్టకపోతే వారు ఎందుకు భయపడుతున్నారని ఏలేటి ప్రశ్నించారు. పట్టా ల్యాండ్‌లో నిర్మాణాలు ఉంటే ఎందుకు భయమని నిలదీశారు. బీజేపీ వైపు వేలెత్తి చూపించి ఎందుకు మాట్లాడుతున్నారని ఫైరయ్యారు. ఆ పాఠశాలల్లో ఎంతమంది హిందువుల పిల్లలకు చదువు చెబుతున్నారని ప్రశ్నించారు. మైనారిటీ పిల్లలకోసం చెరువులో ఎలా కడతారన్నారు. అంబేద్కర్‌ను తాము గౌరవిస్తామని, అక్బరుద్దీన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఏలేటి డిమాండ్ చేశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చినప్పుడు చెరువును ఆక్రమించి ఒవైసీ అక్రమ నిర్మాణాలను కూల్చాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.బీజేపీ అధికారంలోకి వచ్చాక కచ్చితంగా కూలుస్తామని హెచ్చరించారు. తాను ఇల్లీగల్ కట్టడాలపై మాట్లాడుతున్నానని, ఎవరినీ ఉద్దేశించి కాదని ఆయన చెప్పారు. హైడ్రా పేరుతో కూల్చిన నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందా? లేదా? అని ఏలేటి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పేరు మర్చిపోతే తమపై కూడా కేసు పెడతారనే భయం కలుగుతోందని ఏలేటి సెటైర్లు వేశారు. హైడ్రా వల్ల చెడ్డ పేరు వస్తోందని మంత్రి శ్రీధర్ బాబే చెప్పారని మహేశ్వర్ రెడ్డి గుర్తుచేశారు. హైడ్రా ప్రజలను ఏ విధంగా భయపెడుతుందనేది మంత్రి అభిప్రాయాన్ని బట్టి అర్థమవుతోందన్నారు. వంద రోజుల్లో 300కు పైగా నిర్మాణాలను కూల్చారన్నారు.

**ఏలేటికి అక్బర్ కౌంటర్**

బీజేపీ నేతలు తమను భయపెట్టి బెదిరించాలని చూస్తున్నారని, పదేళ్ల నుంచి బీజేపీ ప్రభుత్వాన్ని చూస్తున్నామని అక్బర్ పేర్కొన్నారు. మహేశ్వర్ రెడ్డి అక్రమ కట్టడాలను కూల్చుతామంటున్నారని, వారి బుల్డోజర్లకు ఎన్నడూ భయపడలేదని, భయపడబోమని అక్బరుద్దీన్ కౌంటర్ ఇచ్చారు. తన బిల్డింగ్స్ అన్నింటికీ అనుమతి ఉందని, సభలో మహేశ్వర రెడ్డి తన పేరు తీసుకోవడంపై అక్బర్ అభ్యంతరం వ్యక్తంచేశారు. తాము కోర్టులను, కోర్టు తీర్పులను గౌరవిస్తామని చెప్పుకొచ్చారు.

# కళాశాల ప్రిన్సిపల్ సస్పెన్షన్

సంస్థాన్ నారాయణపూర్,తెలంగాణ ముచ్చట్లు:



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశంను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం ఉదయం రాగి జావా కాళ్ళ మీద పడి శివరాత్రి శామ్యూల్ అనే 8వ తరగతి విద్యార్థి తీవ్ర గాయాలపాలై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో గురువారం ఉదయం అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు గురుకుల పాఠశాల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అంతేకాకుండా పిల్లల తల్లిదండ్రులు కూడా ప్రిన్సిపల్ వెంకటేశం వ్యవహార శైలిపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన ప్రమాదంలో ప్రిన్సిపల్ పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని అన్ని పత్రికల్లో వార్త ప్రచురణ అవడంతో జిల్లా కలెక్టర్ ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# గేదెల పెంపక ఉత్పత్తులపై రైతులకు అవగాహన

- పశువర్ధక శాఖ వైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య.

**మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:**



టేక్మాల్ మండలం కాద్లూర్ గ్రామంలో గురువారం జిల్లా పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుసంపద కార్యక్రమం చేపట్టారు. పాడి రైతులు తమ పశువుల పెంపకం పోషణలో తగు జాగ్రత లు తీసుకోవాలని మెదక్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.వెంకటయ్య అన్నారు. కాద్లూర్ గ్రామంలో గురువారం జిల్లా పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిభిరంలో రైతులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ. రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం ఈ కార్యక్రమం చేపట్టమని తెలిపారు. మండలంలో ని అన్ని గ్రామాలలో పశువర్ధక కార్యకలాపాలను మెరుగుపరచడం విస్తరించడం నాణ్యమైన పశు వైద్య సేవలను అందించడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించిందన్నారు. పశువర్ధక శాఖ పాడి గేదెల ఉత్పత్తులను విస్తరించి రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం నూతన సాంకేతికతతో తక్కువ ఖర్చుతో రైతు ముంగిట్లో చేర్చి 90 శాతం కచ్చి తంగా అధిక పాల దిగుబడి సామర్థ్యం గల మేలు జాతి ఆడదూడల ద్వారా రైతులు అధిక ఆదాయం పెంపొందించడం ద్వారా తక్కువ సమయంలో మేలు జాతి గేదెల వల్ల అభివృద్ధి చేయడంలో లింగ నిర్ధారిత వీర్య నాలిక వినియోగం వలన 90 శాతం కంటే ఎక్కువ మేలు జాతి ఆడ దూడలు పుట్టి మందలో ఆవులు గేదెల సంఖ్య గణనీయం గా పెరిగి రైతులకు పోషణ అభివృద్ధి లాభసాటి గా మారుతుంది పాలీ గేదెల్లో ముర్ర ,ఆవుల్లో, సాయవాల్ గిర్ ,హెచ్ఎఫ్ ,జెర్సీ సంకరజాతి గేదెల్లో వీర్య నాలికలు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక లింగ నిర్ధారణ వీర నాలిక ధర 675 రూ సబ్సిడీ వాటా రైతు వాటా 250రూ. ఒక పశువు వరుసగా రెండుసార్లు లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ గేదెలు చూలు కట్టకపోతే రైతుకు రెండు సార్లు చె ల్లించిన వాటా ధనం 500 తిరిగి రైతు అకౌంట్లో తెలంగాణ రాష్ట్ర పశువర్ధక పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుందని అన్నారు. మొదటి కృత్రిమ గర్భధారణ విఫలమై రెండో కృత్రిమ గర్భధారణ ద్వారా మగ దూడ జన్మిస్తే 250 రూపాయలు తిరిగి రైతుకు జమ చేయబడుతుందని తెలిపారు. ఈ శిభిరంలో 29 పశువులకు గర్భస్థ పరీక్షలు 18 పశువులకు సాధారణ చికిత్సలు నాలుగు పశువు లకు కృత్రిమ గర్భధారణ 36 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందన్నారు.

రైతులు ఆర్థిక అభివృద్ధి కోసం

మేలు జాతి గేదెలు దూడలు మేకలు పెంపకం ఉత్పత్తుల అభివృద్ధికి ప్రణాళిక బద్ధమైన కార్యక్ర మాలను నిర్వహిస్తున్నామని పశువులకు వచ్చే వ్యాధులను అరికట్టడంలో పశువర్ధక శాఖ వైద్య సిబ్బందితో విశేషా వైద్య సేవలు అందిస్తామన్నా రు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు పశువ ర్ధక శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువై ద్య అధికారి డాక్టర్ నాగరాజు, ముసాపేట్ పశువై ద్య అధికారి డాక్టర్ నాగార్జునా ఎల్పుగొండ పశు వైద్య అధికారి డాక్టర్ సౌమ్య , జూనియర్ వెటర్నరీ అధికారి హనుమంతు, సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది ఆనంద్ కుమార్, కృష్ణ గోపాల, దేవరాజ్, రవీందర్, దీపక్ కుమార్, కాద్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ యాదయ్య , రైతులు తది తరులు పాల్గొన్నారు







# తాయిలాలకు తందాన

- టెండర్లలో కొందరు ఇంజినీర్ల అక్రమాలు
- వాటాలు, కమీషన్ ఇచ్చినోళ్లకే ఐఆర్టీ పనులు
- చాంద్రాయణగుట్ట ఈఈపై విజిలెన్స్‌కు ఫిర్యాదు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ఐఆర్టీ (సత్వర మరమ్మతు బృందాల) టెండర్ల ప్రక్రియలో ఎప్పటిలాగే అవకతవకలు చోటు చేసుకున్నాయి. బినామీ గుత్తేదారుల కోసం పలువురు ఇంజినీర్లు అడ్డదారులు తొక్కారు. అంచనా వ్యయం కంటే 30శాతం తక్కువకే పనులు చేయడానికి ముందుకొచ్చిన ఏజెన్సీల ను కాదని.. 10 శాతం, 18శాతం తక్కువకు చేస్తామన్న ఏజెన్సీలకు టెండర్లు అప్పగించా రు. చార్మినార్ జోన్ పరిధిలో ఈ తరహా అవ కతవకలు భారీగా చోటు చేసుకున్నాయి. చాం ద్రాయణగుట్ట సర్కిల్‌లో ఆధారాలతో సహా వెలుగులోకి వచ్చిన ఇంజినీరింగ్ విభాగం తీరు ఇందుకు అద్దంపడుతోంది. ఖైరతాబాద్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి జోన్ల పరిధిలో టెండర్లలో గోల్‌మాల్ జరిగిందనే ఫిర్యాదులొస్తున్నాయి.

**కాగితాలపైనే పనులు..**

రహదారులు, వరదనీటి నాలాలతో విషయమై అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ ఏటా రూ.100కోట్ల మేర ఖర్చు చేస్తోంది. ఎంఈటీ బృందాలు జూన్ నుంచి అక్టోబరు వరకు, ఐఆర్టీ బృందాలు నవంబరు నుంచి మే నెలాఖరు వరకు పని చేసేలా జీహెచ్ఎంసీ ప్రణా ళిక రూపొందించింది. నిర్దేశించుకున్న లక్ష్యాలు, నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఎలాంటి పనులు జరగకుండానే ఆయా ఏజెన్సీ లకు ఇంజినీర్లు భారీగా బిల్లులు చెల్లించి వారి వాటా తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

**చాంద్రాయణగుట్ట సర్కిల్‌లో..**

లలిత్‌బాగ్ (36వ వార్డు) టాటా ఏస్ వాహనం, కార్మికులు, మరమ్మతు సామగ్రితో రోడ్లపై గుంతలు పూడ్చేందుకు, వరదనీటి నాలాల మ్యా న్‌హోళ్లపై ఉండే పగిలిన మూతలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేసేందుకు రూ.13.25ల క్షల అంచనా వ్యయంతో టెండరు పిలిచారు. ఇంజినీరు 33 అర్హతలను నిర్ణయించగా, అన్ని పత్రాలను అప్‌లోడ్ చేసి, అంచనా వ్యయంలో 28.93శాతం తక్కువకే పని చేస్తానంటూ ఓ ఏజెన్సీ ముందుకొచ్చింది. ఇంజినీరు మాత్రం 18శాతం తక్కువకు పని చేస్తామన్న ఏజెన్సీకి కాంట్రాక్టు ఇచ్చారు. ఇదేంటని అడిగితే.. తిర స్కరణకు గురైన ఏజెన్సీకి గతంలో పని చేసిన అనుభవం లేదనే కారణం చూపారు. ఈ విష యాన్ని నిబంధనల్లో చూపకుండా, ఉద్దేశపూ ర్వకంగా దరఖాస్తును తిరస్కరించడం విమ ర్శలకు తావిస్తోంది. ఆ గుత్తేదారు ఇంజినీరుపై జీహెచ్ఎంసీ కమిషనర్, విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. అదే సర్కిల్, జోన్ పరిధిలోని ఇతర సర్కి ళ్లు, ఖైరతాబాద్ జోన్‌లోనూ ఈ తరహా తప్పిదా లు జరిగాయనే విమర్శలున్నాయి.

**విదేశాల్లో షికారు..**

ఐఆర్టీ, ఎంఈటీ పనుల బిల్లులు వచ్చాక గతేడాది కొందరు ఇంజినీర్లు దుబాయ్, మలేషియా యాత్రలకు వెళ్లడం, తరచుగా గుత్తేదారులు కొందరు ఇంజినీర్లను తిరుమల యాత్రకు తీసుకెళ్తుండటం జీహెచ్ఎంసీలో సర్వసాధారణమైంది. ఇందుకు సంబంధిం చిన ఖర్చులన్నీ గుత్తేదారులే భరిస్తున్నారు.

# ఫార్ములాఇ వివాదంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు

- కేటీఆర్ పై అవినీతికి సంబంధించి ఏసీబీ కేసులో అర్ఎస్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ 14/2024 లో మాజీ ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ పై అవినీతితో సంబంధిత ఆరోపణలను రిటైర్డ్ అడిషనల్ డీజీ అర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ప్రస్తుత పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చే ఇచ్చిన ఫిర్యాదులో, 55 కోట్ల రూపాయల నుంచి ఒక్క పైసా కూడా కేటీఆర్ జేబు ల్లోకి వెళ్లినట్టు నిరూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఆరు నెలలపాటు శ్రమించి కూడా ఈ అంశంపై సరైన ఆధారాలు తీసుకురాలేకపోయా రని పేర్కొన్నారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఎఫ్ఐఆర్ లో పేర్కొన్న 'ప్రొసీజర్ వయోలేషన్స్' మాత్రమే ఆధారంగా కేసు నమోదు చేశారని, దీనిపై శాఖాపరమైన విచారణ జరిపి నిజాలు తేల్చుకోవ చ్చు. సచివాలయంలో ఇదే తరహా ప్రొసీజర్ వయో లేషన్స్ ప్రతీ డిపార్ట్మెంట్‌లో రోజూ జరుగుతాయని, వీటిని క్రమబద్ధీకరించడం అవసరమని చెప్పారు. అలాగే, ఆయన రాష్ట్ర ఖజానాకు నష్టం జరిగితే, అది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్లనే జరిగినట్లుగా పేర్కొన్నారు. ఫార్ములాఇ అగ్రి మెంట్ రద్దు విషయంలో రేవంత్ రెడ్డి, నిపుణుల కమిటీతో చర్చలు జరపకుండా, కేబినెట్ అనుమతి లేకుండా నిర్ణయాలు తీసుకున్నందున తెలంగాణ కు వచ్చేది వందల కోట్ల రాబడిని గాల్లో చరిపిం చింది అని ఆయన ఆరోపించారు. ఈ వివాదంలో కేటీఆర్ కంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలకంగా బాధ్యత వహించే వారేనని, ఫార్ములాఇ కేసులో ఆయన ఏ1 గా నిలవడం తప్పని సరి అని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఇంతకు ముందు అనేక ఆర్థిక నేరాలపై పరిశోధనలు చేసిన ప్రవీణ్ కుమార్, ఈ కేసులోనూ ప్రభుత్వ ఖజానాకు నష్టం జరగకుండా తీసుకునే చర్యలు సరైనవేనని, రేవంత్ రెడ్డి నియంత్రణలో ఉండే నిర్ణయాలు తెలంగాణకు ఎంతగా దెబ్బతినే అవకాశం ఉందో స్పష్టం చేశారు.





# ప్రజాస్వామ్య పాఠాలు నేర్పిన మాదిరి ఎన్నికలు

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

ధర్మసాగర్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యా ర్థుల్లో పెంపొందించేందుకు ప్రత్యేకంగా 'స్కూల్ స్టూడెంట్ క్యాబినెట్' మాదిరి ఎన్నికలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జ్ ప్రధా నోపాధ్యాయుడు ధర్మ ప్రకాష్ అధ్యక్షత వహించారు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు రామకృష్ణ సమన్వ యకర్తగా వ్యవహరించారు. ఈ ఎన్నికల కార్యక్ర మం గత పది రోజులుగా విద్యార్థి అభ్యర్థుల ఎంపిక, నామినేషన్ పత్రాల స్వీకరణ, గుర్తుల కేటాయింపు, ప్రచార కార్యక్రమాలు, ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్, మరియు ఫలితాల ప్రకటనలతో చురుగ్గా సాగింది. అభ్యర్థులు తమ కార్యాచరణ ప్రణాళికను విద్యార్థులకు వివరించడం ద్వారా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో పదవ తరగతి విద్యార్థి సిద్ధు, 9వ తరగతి విద్యార్థి కార్తీక్, 8వ తరగతి వి ద్యార్థి మనోజ్ వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించి, స్టూడెంట్ క్యాబినెట్‌కు ఎన్నికయ్యారు. ముగింపు సమావేశంలో ఉపాధ్యాయులు కవిత, సురేష్, పద్మజ, రాజమ్మ, కిరణ్ మైలు తదితరులు



ఎన్నికల ప్రక్రియ విజయవంతమైన నేపథ్యంలో వి ద్యార్థులకు ప్రజాస్వామ్య పాఠాలను వివరించారు. ప్రత్యేకంగా ఓటు ప్రాముఖ్యత, ఎటువంటి ప్రలోభాల కు లొంగకుండా ఓటు హక్కును వినియోగించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఎలా పరిరక్షించవచ్చో, విద్యార్థులుగా సమాజ అభివృద్ధిలో వారి పాత్ర ఏమిటి అనే విషయాలను వివరిస్తూ, విద్యార్థుల్లో సమాజంలో చైతన్యం కలిగేలా ప్రేరణ నింపారు. ఈ కార్యక్రమం ప్రజాస్వామ్య సిద్ధాంతాలను ప్రాతి పదికగా విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందిం చడంలో ముందడుగుగా నిలిచింది.




# టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలో టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదలైం ది. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ గురు వారం(డిసెంబర్ 19) ఒక ప్రకటన విడుదల చేసింది. వచ్చే ఏడాది(2025) మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 22న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24న ఇంగ్లీష్, 26న గణితం, 28న ఫిజిక్స్, 29న బయోలజి, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30వరకు పరీక్ష లు జరగనున్నాయి. ఇప్పటికే తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే.



# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఏబిసిడి వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ రిటైర్డ్ హైకోర్టు జడ్జి షమీం అక్తర్‌ను మాదిగ ప్రతినిధులు కలుసుకుని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కాయిత బిక్షపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షు లు, మండల అధ్యక్షులు, మాదిగ నాయకులు, ఉపకులాల ప్రతినిధులు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. వర్గీకరణలో మాదిగలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, ఉద్యోగ, ఇతర రంగాలలో సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు. మాదిగ సమాజానికి న్యాయం జరిగేలా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ తమ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు, ఉపకు లాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థను బలోపేతానికి ప్రభుత్వం చర్యలు..

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
- కొల్చారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ అండ్ కాలేజ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ తెలంగాణ ముచ్చట్లు:**

విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసి డెన్షియల్ బాలికల పాఠశాల, ప్రభుత్వ కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా సంద ర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, విద్యార్థుల మెనూ, డైనింగ్ హాల్ డార్మెం టరీ, స్టోర్ రూమ్ సంబంధిత వాటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. ప్రభుత్వ విద్యాలయాలు పరి శుభ్రంగా ఉంచుతూ ఆహ్లాదకరమైన వాతావర ణాన్ని విద్యార్థులు కలిగించి ఉత్తమ విద్యా బోధన అందించాలని, నూతన మెనూ సక్రమంగా అమలు చేయాలని, మెనూ తయారు చేసే విధానంలో నైపు ణ్యత సంపాదించుకునేలా వంట మాస్టర్లకు అవగా హన అవసరమని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు. వంట వండడం వడ్డించ డం అనే విధానాలు మార్పులు కనపడాలన్నారు. మెనూ అమలపరిచే విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పు అని జిల్లా కలెక్టర్ హెచ్చరించా రు విద్యార్థినిలు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# ఎస్సీ వర్గీకరణపై ప్రతిపాదనలు సమర్పించిన అనంతపురం కమలేష్

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభు త్వం నియమించిన ఏకసభ్య కమిషన్‌కి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అనంతపురం కమలేష్ ప్రతిపాదనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పూర్త య్యే వరకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని, రిజర్వేషన్లను ఎస్సీ లోని 59 కులాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం కేటా యించాల్సిన అవసరం ఉందని సూచించారు. మాదిగ కులం ఉమ్మడి రిజర్వేషన్లలో తీవ్ర నష్టపోయిందని, ఎస్సీ జనాభాలో 70 శాతం ఉన్న మాదిగలకు రిజర్వేషన్లలో 70 శాతం వాటా ఇవ్వాలని కమలేష్ డిమాండ్ చేశారు. అలాగే మాదిగలను ఒక గ్రూపు, మాలలను ఒక గ్రూపు, ఉప కులాలను మరో గ్రూపుగా విభజించి, వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజ ర్వేషన్లు అమలు చేయాలని సూచించారు. ఈ ప్రతిపాదనలు ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్‌కు వినతిపత్రం ద్వారా అంద జేశారు. ఈ కార్యక్రమంలో తాటికాయల రఘు, కొంగ రాజు, కృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు.

# రాయ్ మరణం ఎంతో బాధించింది: సీపీ

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

దేశ సేవ చేస్తూ రాయ్(స్నిఫర్ డాగ్) మరణిం చడం ఎంతో బాధించిందని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం ఎక్స్‌లో పోస్టు చేశారు. "నా పెంపుడు శునకం హెజెల్ గతంలో మూడు కూనలకు జన్మనిచ్చింది. రాయ్, స్వీటీ, మ్యాక్స్‌ల ను 2019లో హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో విధుల కోసం పారిశ్రామిక భద్రతా దళానికి బహుమతిగా ఇచ్చాను. రాయ్ ఇటీవల అనారోగ్యంతో మరణిం చింది. స్వీటీ, మ్యాక్స్..హలో చెప్పగా విషాదంగా కనిపించాయి" అని వివరించారు. కొన్ని చిత్రాలను పోస్టు చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ | తెలుగు దిన పత్రిక


# సీఎం కప్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కొణిజర్ల మండలంకు గోల్డ్ మెడల్



**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు**

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ ఖమ్మం జిల్లా అథ్లెటిక్స్ ట్రైయాతిలిన్ అండర్ 14 విభాగంలో (పరుగు పందెం 60 మీటర్స్ , 600 మీటర్స్ లాంగ్ జంప్) లలో కొణిజర్ల మండలం పెద్ద మునగాలకు చెందిన వేముల కొండ రమేష్ కుమారుడు వేములకొండ చరణ్ గౌడ్ మొదటి బహుమతి గోల్డ్ మెడలను, అదే విధంగా కిడ్ జావలిన్ లో ద్వితీయ బహుమతి సిల్వర్ మెడల్ సాధించి అథ్లెటిక్స్ విభాగంలో ప్రతిభ కనపరిచి అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యాడు వేములకొండ చరణ్ గౌడ్, ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ అకాడమీలో ఎండి గౌస్ సమక్షంలో శిక్షణ పొందుతున్నాడు ఖమ్మం రోటరీ నగర్ సెంచరి హై స్కూల్ నందు విద్యను అభ్యసించుచున్నాడు ఈ బహుమతులను ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి శర్మ , డి వై ఎస్ ఓ సునీల్ కుమార్ రెడ్డి , అథ్లెటిక్స్ కోచ్ ఎండి గౌస్ అసోసియేషన్ సెక్రెటరీ ఎండి షఫీ, సింగరాయపాలెం పిఈటీ ఏ న్ వెంకటేశ్వర్లు ల చేతులు మీదుగా ప్రశంస పత్రములు మెడల్స్ ను అందుకున్నాడు గురువారం కొనిజర్ల తాసిల్దార్, ఎంపీడీవో, విద్యాశాఖ అధికారి, కొనిజర్ల మండల సీఎం కప్ క్రీడల కన్వీనర్ ఫిజికల్ డైరెక్టర్ యుటిఎఫ్ రంజాన్ పెద్ద మునగాల హై స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణయ్య ఫిజికల్ డైరెక్టర్ గుమ్మిడేల్లి రాంబాబు పంచాయతీ కార్యదర్శి సుధీర్ ఖమ్మం సెంచరీ హై స్కూల్ ప్రిన్సిపల్ ప్రభాకర్ స్కూల్ పి ఈ టి వీరబాబు మరియు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు మండల నాయకులు తదితరులు అభినందించారు.

# తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొల్లెపాక రాజేష్



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరమ్ రాష్ట్ర కమిటీ, హన్మకొండ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు బొల్లెపాక రాజేష్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ప్రకటించింది. ఈ మేరకు ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బూరుగుల నాగేందర్ ఒక ప్రకటన విడుదల చేశారు.

తెలంగాణ ముచ్చట్లు తెలుగు దినపత్రిక సంపాదకుడు అయిన బొల్లెపాక రాజేష్, జర్నలిజం రంగంలో ఉన్నత సేవలు అందించడంతో పాటు మాదిగ సమాజ అభ్యున్నతికి చేసిన కృషిని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాగేందర్ తెలిపారు. రాజేష్, హన్మకొండ జిల్లాలో ఒక సామాజిక కార్యకర్తగా ప్రజల మన్ననలు పొందారు. ఆయన అనుభవం, జర్నలిజం రంగంలో నైపుణ్యం, మాదిగ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి, ఫోరమ్ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఫోరమ్ కమిటీ పేర్కొంది.రాజేష్ మాట్లాడుతూ ,ఈ బాధ్యతతో సమాజ సేవలో మరింత అంకిత భావంతో ముందుకు సాగుతానన్నారు. మాదిగ జర్నలిస్టుల హక్కులను పరిరక్షించడంలో, వారి అభ్యున్నతికి కృషి చేయడంలో నా సహకారం కొనసాగుతుంది" అని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బూరుగుల నాగేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# పామిరెడ్డిపల్లి లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే పథకం గురువారం పెద్ద మందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో కొనసాగింది. ఇప్పటివరకు 660 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి స్రవంతి తెలిపారు.పథకానికి సంబంధించిన సర్వేను వేగంగా పూర్తి చేసి, నివేదికను ప్రభుత్వానికి సకాలంలో అందించాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు పంచాయతీ కార్యదర్శి స్రవంతి కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మధిర శ్రీశైలం వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో నిరుపేద కుటుంబాలకు ఇల్లు లేని వారికి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే సేవలు అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇందిరా లక్ష్మారెడ్డి, మధిర శ్రీశైలం, చందు, నరేష్, కృష్ణ, నరసింహ, పంచాయతీ కార్యదర్శి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధు టెంట్ హౌస్ లో మినీ క్రిస్మస్ వేడుకలు

**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**

కాజీపేట్ బాపూజీ నగర్ మెయిన్ రోడ్ లోని సిద్ధు టెంట్ హౌస్ లో బిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హాజరైనారు. పాస్టర్ జాషువా ప్రార్థన చేసి దైవ సందేశాన్ని చేసిన తర్వాత కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు జన్మదినాన్ని చాలా గొప్పగా ప్రపంచంలో జరుపుకోవడం గొప్ప విశేషం అన్నారు. యేసు మార్గంలో ప్రపంచ మానవాళికి రక్షణ సమాధానం ప్రేమ సంతోషం అనే ఏసుక్రీస్తు చెప్పిన మాటలు నేనే జీవం నేనే సత్యం నేనే మార్గం అనే మాటలు ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ కుటుంబిలకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బి ఆర్ ఎస్ రాష్ట్ర మహాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్, సిరిమల దశరథం, గబ్బెట కరుణ్, దువ్వ కనకరాజు, పాలడుగుల శివకుమార్, రాజు, పాలడుగుల రామస్వామి, సుంచు అశోక్ ,ఎండి హుస్సేన్ దువా నరేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి అయ్యాక ముఖం చాటేసిండు

- బిఆర్ఎస్వి నాయకులు లకావత్ చిరంజీవి
- సమగ్ర సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులను మరచిన రాష్ట్ర ప్రభుత్వం
- ప్రభుత్వం కొలువై ఏడాది దాటినా మాట నిలబెట్టుకోని ప్రభుత్వ వైనం
- పది రోజులుగా సమ్మె చేస్తున్నా స్పందిచన ప్రభుత్వం
- కేజీబీవీ పాఠశాలలో నిలిచి పోయిన విద్యాబోధన పట్టించుకోని ప్రభుత్వం
- సమ్మెలో పాల్గొని మద్దతు ప్రకటించిన విద్యార్థి జేఏసీ నాయకులు చిరంజీవి





**స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు**

తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించి, వారికి పర్మినెంట్ చేయాలని భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా జనగాం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గత పది రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు చేస్తున్నా నిరవధిక సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలియపరచడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 ఏడ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్నా సమగ్ర సర్వశిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమగ్ర శిక్ష లో పని చేస్తున్న ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలని , హెల్త్ కార్డులు, ఆరోగ్య భీమా, జీవిత బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ , మరణించిన కుటుంబాలకు ఎక్స్రెగ్రెసియా అందజేయాలని, పార్ట్ టైం ఉద్యోగులను ఫుల్ టైం ఉద్యోగులు గా గుర్తించాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. గత 18 సంవత్సరాల నుండి చాలి చాలని వేతనం, ఇక నైనా పర్మినెంట్ కాదని ఆశతో ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప సమగ్ర సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల బ్రతుకులు మారడం లేదని, గత సంవత్సరంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో అప్పటి పీసీసీ చైర్మన్ హోదాలో వచ్చి మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు సరైన న్యాయం చేసి, మిమ్ములను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకొని ఉద్యోగులకు న్యాయం చేసి సమగ్ర శిక్ష ఉద్యోగులనందరిని రెగ్యులర్ చేయాలని, జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో సరైన న్యాయం జరిగేలా ప్రకటన చేసి ఆదుకోవాలని ఆయన అన్నారు. నిరవధిక సమ్మె చేయడం ద్వారా కేజీబీవీ పాఠశాలలో చదువులు కొనసాగడం లేదన్నారు. దీని వలన విద్యార్థినులు చదువులో వెనుకబడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చేస్తున్నా నిరవధిక సమ్మె విరమించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమగ్ర సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్నా పోరాటానికి భారత రాష్ట్ర సమితి, అనుబంధ విద్యార్థి విభాగం అండగా నిలుస్తామని అన్నారు.




# ఎస్సీ ఏబీసీడి వర్గీకరణ చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందించాలి

- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ డిమాండ్
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ చైర్మన్ శమీమ్ అక్తర్ కు వినతి పత్రం అందజేత
- బొల్లెపాక రాజేష్, తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వం ఎస్సీ ఏబీసీడి వర్గీకరణ చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లెపాక రాజేష్ కోరారు. గురువారం హన్మకొండలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ చైర్మన్ శమీమ్ అక్తర్ ని కలిసి తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనల మేరకు వర్గీకరణ చేసి ఎస్సీ జాబితాలో ఉన్న59 కులాలతో పాటు వారికి జనాభా దామాషా ప్రకారం ఎవరికెంతో వారికి అంత వాటా ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ డిమాండ్ గత 30 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో ఉన్నదన్నారు . ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన పేద కులాల ప్రజల స్థితిగతులు దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగం ద్వారా అందాల్సిన ఫలాలు 59 కులాలకు సక్రమంగా అందడం లేదని 30 ఏళ్లుగా పోరాటం జరుగుతుందన్నారు. షెడ్యూల్ కులాల ప్రజలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. స్వాతంత్రం కన్నా ముందే నిజాం కాలంలో భాగ్యరెడ్డి వర్మ నాయకత్వంలో దళితుల అభ్యున్నతి కోసం జరిగిన కృషిలో కూడా ఎస్సీ జాబితాలో ఉన్న మాదిగ, ఉపకులాల ప్రజలకు అన్యాయమే జరిగిందని చెప్పారు. సుప్రీంకోర్టు ఇచ్చిన డైరెక్షన్ ఆధారంగానే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విచక్షణాధికారంతో 2011 జనాభా లెక్కల ఆధారంగానే కాకుండా 2014, 2024 లో చేసిన (సమగ్ర కుటుంబాల సర్వే) జనాభా లెక్కల ఆధారంగా కోటాను పెంచి జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణక చేసి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంద్యాల సుమన్, పసునూరి సంపత్ కుమార్,గాదె పృథ్వి,చిట్యాల రమేష్,అనిల్, కుమార్,కరుణాకర్ తదితరులు ఉన్నారు.




# అమిత్ షా ను మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి

- అంబేద్కర్ ను అవమానిస్తే ఊరుకునేది లేదు.
- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరం వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ.

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ను ప్రధాని మోడీ మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలనీ తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయం లో అయన విలేకరుల తో మాట్లాడారు. అమిత్ షా తన అగ్రకుల ఆధిపత్యాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రదర్శిస్తూ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశంలో ఉన్న దళిత, బహుజన సమాజాన్ని అవమానించడమే నన్నారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి మంత్రి పదవి ని స్వీకరించి అంబేద్కర్ ను విమర్శించడం అయన అవివేకానికి నిదర్శనం అన్నారు.అగ్రకుల, మనువాద భావజాలం ను పెంచి పోషించేలా అంబేద్కర్ ను టార్గెట్ చేసి మాట్లడడం అంటే ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేసినట్లు భవిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ స్పూర్తితో ముందు కెళ్తున్నాం అని చెపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ మంత్రి వర్గం నుండి అమిత్ షా ను బర్తర ఫ్ చేసి తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుండి దేశ వ్యాప్తంగా దళితుల పై దాడులు పెరగడం తో పాటు రాజ్యాంగం పై కూడా విమర్శలు పెరిగాయని అన్నారు.రాజ్యాగం పరిరక్షణ కు దళితులు పెద్ద ఎత్తున ఉద్యమలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ ను, రాజ్యాంగం ను విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన పదాలకు నమస్కరించాలని డిమాండ్ చేశారు. అయన వెంట రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్ మాదిగ ఉన్నారు.




# 18 నెలల్లో స్టేషన్ అభివృద్ధి చూపిస్తా

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- స్టేషన్ అభివృద్ధికి 30ఏళ్లుగా కృషి చేస్తున్నాను
- నాకు ఎవరితో పోటీ లేదు.
- కడియం శ్రీహరి వల్ల ఎవరికీ ఏవిధమైన ఇబ్బంది ఉండదు
- నా నియోజకవర్గ ప్రజలకు పని చేయడమే నా కర్తవ్యం
- సింగపురం ఇందిరా కు... నాకు మధ్య ఎలాంటి విభేదాలు లేవు
- రాజకీయంగా నేను చేయని పదవులు లేవు.
- నాకు పదవులు అవసరం లేదు...
- అయ్యే పనిని అవుతుంది అని, కానీ పనిని కాదు ఖచ్చితంగా మాట్లాడుతా.... అది నాస్వభావం
- పార్టీలో కొత్త, పాత తేడా లేదు
- మనందరంకలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం.

**స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు**

రానున్న 18నెలల్లో స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మార్చేస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ**

30ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు నన్ను స్వంత బిడ్డలా అక్కున చేర్చుకొని ఆశీర్వదిస్తున్నారని, వారి ఋణం తీర్చుకోలేనిదని అన్నారు. 15ఏళ్ల తర్వాత నా పై నమ్మకంతో మళ్ళీ నన్ను ఎమ్మెల్యే గా గెలిపించారాని కాబట్టి వారి నమ్మకం నిలబెట్టుకునే విధంగా పని చేస్తానని తెలిపారు. సింగపురం ఇందిరా కు నాకు మధ్య ఎలాంటి బేదాభిప్రాయాలు గాని, విబేధాలు గాని లేవన్నారు . రాజకీయంగా నేను చేయని పదవులు లేవని, ఇంకా నాకు ఏ పదవులు అవసరం లేదని, నాకు ఎవరితో పోటీ లేదని తేల్చి చెప్పారు. విభేదాలు సృష్టించి పని చేయాల్సిన అవసరం నాకు లేదని, నా నియోజకవర్గ ప్రజలకు పని చేయడమే నా కర్తవ్యమని స్పష్టం చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీలో గాని, నియోజకవర్గంలో గాని కొత్త పాత అనే తేడాలు ఉండవని, అందరం కలిసి ఒక కుటుంబంలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురావేయడమే మన లక్ష్యం అని అన్నారు. ఈ సంక్రాతిలోగ స్టేషన్ ఘనపూర్ గ్రామాన్ని ముఖ్యమంత్రి తో మున్సిపాలిటీగా ప్రకటన చేయిస్తానని దానితో పాటే మున్సిపాలిటీ అభివృద్ధికి 25కోట్ల నిధులు కూడా సీఎం తో మంజూరు చేపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. అదే విధంగా మున్సిపాలిటీ కేంద్రంలో 500మంది కూర్చునే విధంగా మున్సిపాలిటీ టౌన్ హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు. 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి మరియు 100పడకల అస్పత్రి భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రత్యేక చొరవతో 100పడకల అస్పత్రి నిర్మాణానికి 4ఎకరాల ఆర్టీసీ స్థలాన్ని కేటాయించారాని దీనికి సీఎం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 30కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయబోతున్నట్లు అలాగే నియోజకవర్గ కేంద్రంలో ఇప్పటి వరకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లేదని కావున ప్లై ఓవర్ పక్కన ఉన్న రెండు ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేసుకోబోతునట్లు వెల్లడించారు. నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు, యువతకు ఉపయోగపడే విధంగా అత్యాధునిక వసతులతో లైబ్రరీ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోనే అత్యధికంగా స్టేషన్ ఘనపూర్ గ్రామానికి 250ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు చూడాలని కోరారు. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 750కోట్ల నిధులు తెచ్చుకున్నామని, రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు రాలేదని స్పష్టం చేశారు. రానున్న 18నెలల్లో అంటే 2026 మే వరకు స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మార్చేస్తానని నియోజకవర్గ ప్రజలకు మాట ఇచ్చారు. కడియం శ్రీహరి మాట తప్పే వాడు కాదని, మాట ఇచ్చాను అంటే ఖచ్చితంగా మాట నిలబెట్టుకుంటాని హామీ ఇచ్చారు. నేను అయ్యే పనిని అవుతుంది అని, కానీ పనిని కాదు అని ఖచ్చితంగా మాట్లాడుతానని అది నా స్వభావం అని తెలిపారు. కానీ అలా చెప్పడం అందరికీ నచ్చదని అన్నారు. నా పరిధిలో ఉండి న్యాయబద్ధమైన పని అయితే తప్పకుండా చేస్తానని తెలిపారు. నా వద్దకు రావడానికి ఎవరూ సంకొంచించాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో మహిళా సంఘాలకు పెద్ద పీట వేసానని, ప్రతీ మహిళను బిడ్డలా, తల్లిలా మాత్రమే భావించానని అన్నారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అభివృద్ధి జరిగింది అని చెప్పుకునే విధంగానే పని చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రస్తుత, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక






# విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం..

- సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్
- షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం హనుమకొండ బహిరంగ విచారణ
- షెడ్యూల్డ్ కుల సంఘాల నుంచి 135 దరఖాస్తుల స్వీకరణ

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు.

హనుమకొండ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో గురువారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 135 వినతులు, అభ్యర్థనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు , వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు హనుమకొండ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఏకసభ్యకమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు.

**హసన్పర్తి మండలం సుబ్బాయపల్లి ఎస్సీ కాలనీ సందర్శన**

హసన్పర్తి మండలం సుబ్బాయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల డిఎస్సి డివో , ఎస్ డబ్ల్యూ ఓ లు, ఎస్సీ, ఎస్టి, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఈవి శ్రీనివాస్ రావు, పలువురు జిల్లా అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విమానాశ్రయంలో తెలంగాణ పర్యాటక సమాచార కేంద్రం ప్రారంభం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ పర్యాటకులకు మరింత చేరువగా సేవలందించేందుకు శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రత్యేక పర్యాటక సమాచార కేంద్రాన్ని ప్రారంభించింది.ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. పర్యాటక రంగంలో కొనసాగుతున్న సంస్కరణల భాగంగా పర్యాటకులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఈ సమాచార కేంద్రం ద్వారా రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలు, హోటళ్లు, టూర్ ప్యాకేజీలు, రిజర్వేషన్లు, రూట్ మ్యాప్ వంటి వివరాలను పర్యాటకులకు అందిస్తారు.ఈ కేంద్రం ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సేవలందించనుంది. ఇప్పటికే బషీర్‌బాగ్, బేగంపేట, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, శిల్పారామం వంటి ప్రాంతాల్లో పర్యాటక సమాచార కేంద్రాలు విజయవంతంగా సేవలందిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, సంచాలకులు జెండగే హనుమంతు కొండిబా, జీఎంఆర్ సీఈవో ప్రదీప్ ఫణిక్కర్ తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేసింది

- బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, కృష్ణా నాయక్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేసిందని మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ విమర్శించారు. గురువారం వనపర్తి లోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్ మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ గురించి రేవంత్ రెడ్డి ఏ నియోజకవర్గానికి వెళ్ళిన రైతు రుణమాఫీ విషయంలో ఎవరైనా రైతులు రుణం తీసుకొని వారు ఉంటే కచ్చితంగా మేము రైతు రుణమాఫీ మొదటి ప్రాధాన్యతగా మాఫీ చేస్తామని రైతులను నమ్మించి మోసం చేశారు. పెద్ద ఎత్తున ఓట్లు వేయించుకోవడం జరిగింది. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూడా ఏ నియోజకవర్గానికి వెళ్లిన అక్కడ ఉన్న దేవుళ్ళ మీద ఒట్టు వేసి కచ్చితంగా రుణమాఫీ చేస్తామని చెప్పారు. రైతులను ప్రభుత్వం వచ్చి కొన్ని రోజులే అయింది అని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారు. తర్వాత రుణమాఫీ గురించి మర్చిపోయి వాళ్లు రుణమాఫీ చేయడానికి వాళ్లు ఎంచుకున్న ప్రక్రియనే తప్పు .వనపర్తి నియోజకవర్గం లో రైతుబంధు తీసుకున్నా రైతులు దాదాపు 90 వేల మంది ఉన్నారు. 90000 మంది రైతులకు రైతుబంధు మొత్తం కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని సీజన్లో కలిపి 907 కోట్ల రూపాయలు రైతుబంధు రూపంలో చెల్లించడం జరిగింది. దాదాపు 93 వేల మంది రైతులకు రైతుబంధు వస్తుంటే దాంట్లో కనీసం 80శాతం మంది అయినా బ్యాంకులో కెళ్ళి రుణాలు తీసుకుంటారు. అంటే దాదాపు 72,000 మంది రైతులు బ్యాంకుల నుండి రుణాలు తీసుకుంటారు. అర్హులను ఏ విధంగా ఎంపిక చేసి దానిలో భాగంగా చేసింద్రు. ఆ విధానమే తప్పు ఆ రైతుబంధు తీసుకున్న ప్రతి రైతు రుణం తీసుకుంటారు. కొంతమంది అనివార్య కారణాలవల్ల 20 శాతం మంది రుణాలు తీసుకోకపోయినా దాదాపు 70000 మంది రైతులు రుణాలు తీసుకున్నా రైతులు ఉంటారు. నియోజకవర్గంలో మొత్తం రుణమాఫీ కింద అర్హులను ప్రభుత్వం సెలెక్ట్ చేసింది 43, 601 మందిని సెలెక్ట్ చేశారు. మిగతా సగం మంది ఏమైపోయింద్రు ఎక్కడ ఉన్నారని ఏ ముఖ్యమంత్రి, మంత్రి చెప్పడని అదేవిధంగా లక్షలోపు ఉన్నవాళ్లు వ్యవసాయ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు అర్హులైన రైతులు 30,136మంది రైతులు ఉన్నట్లుగా గుర్తించారు. ఇప్పటివరకు రుణమాఫీ వచ్చిన రైతులు 20307 మందికి రుణమాఫీ జరిగింది. ఇంకా 9829 మంది ఇంకా మిగిలి ఉన్నారు. వనపర్తి నియోజకవర్గం లో మొత్తం 43601 మంది ఉంటే 28 406 మందికి రుణమాఫీ అయింది. ఇంకా 15 వేల195 మందికి రుణమాఫీ కాలేదు. పాలకులు మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని పాలకులకు పాలన మీద పట్టు లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యం

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జేఎన్ఎస్ లో రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్ పోటీలను తెలంగాణ స్టేట్ అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ శివసేనా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాస దృఢత్వానికి దోహదపడతాయన్నారు. క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. సహనము, క్రమశిక్షణ, తదితర నైపుణ్యాలను క్రీడలు పెంపొందిస్తాయన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలు పండగ వాతావరణం లో జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో జిమ్నాస్టిక్స్ అనగానే ఓరుగల్లు గుర్తుకు వస్తుందన్నారు. ఇక్కడి క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. కోచ్ లుగా, క్రీడాధికారులుగా పనిచేశారన్నారు. హనుమకొండ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలలో 15 జిల్లాల నుంచి 200 మంది బాలబాలికలు, 50 మంది అధికారులు పాల్గొంటున్నారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలలో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ లో క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జూన్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం కాబోతుందన్నారు. గత 10 ఏళ్లలో స్పోర్ట్స్ కు తగినంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు క్రీడలను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, చెడు వ్యసనాల వైపు మళ్లకుండా ఉంటారని అన్నారు. చదువులతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలన్నారు. క్రీడల్లో రాష్ట్రానికి దేశానికి మంచి పేరును తీసుకురావాలన్నారు. హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామ,మండల, జిల్లాస్థాయిలలో క్రీడలలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. క్రీడలలో తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. క్రీడలలో ఒకరు మాత్రమే విజయం సాధిస్తారని తెలిపారు. ముంబై నుంచి వచ్చిన క్రీడా అధికారులు క్రీడాకారులలో ని ప్రతిభను గుర్తిస్తారని అన్నారు. క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. చీఫ్ మినిస్టర్స్ కప్ జిల్లాస్థాయి పోటీలు ముగియగా ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్, ఇతర అధికారులతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.





## కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు వెంటనే నమోదు చేయాలి

- హోంశాఖ మంత్రిత్వ శాఖకు వెంటనే రాజీనామా చేయాలి

**భీమదేవరపల్లి తెలంగాణ ముచ్చట్లు**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంతెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమముతో పాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. భీమదేవరపల్లి మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ,బహుజన నాయకులు ,జేఏసీ నాయకులు ,కుల సంఘాలు, దళిత బహుజన సంఘాల నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క సందేహాలు ఆలోచనలు ఇవ్వడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ అంబేద్కర్ అని పలుమార్లు సంబోధిస్తూ కించపరిచే విధంగా మాట్లాడడం జరిగింది, దీనికి ఈ కార్యక్రమానికి నిరసనగా అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున కార్యక్రమం చేయడం జరిగింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ అంబేద్కర్ అనే బదులు ఏదో ఒక దేవుడిని స్మరించుకుంటే స్వర్గ లోకం దొరుకుతుందని ఎగతాళి చేసి పార్లమెంట్లో అవహేళనగా మాట్లాడిన అమిత్ షా పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ కేంద్ర మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు ఇటువంటివి ఏ పార్టీ వారైనా మాట్లాడితే అంబేద్కర్ గురుంచి అగౌరవంగా హేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదని తెలంగాణ అంబేద్కర్ సంఘం డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరు ప్రేమ్ రాజ్, హుస్నాబాద్ జెఎసి చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ దేగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర కార్యదర్శిలు తోందూరి ఎల్లన్న బహుజన్,కండె సుధాకర్, మాడుగుల అశోక్, మాడుగుల ఈశ్వరయ్య, రేణిగుంట్ల బిక్షపతి, అంబాల చక్రపాణి, నియోజకవర్గ అధ్యక్షులు చింతకింది శంకర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జేరుపోతుల అంజయ్య,తాడురి చిరంజీవి కాంగ్రెస్ నాయకురాలు చిదురాల స్వరూప, శారద చంద్రకళ ,తాళ్లపల్లి మధుకర్, కొమ్ముల నగేష్ ,కొమ్ముల రవీందర్ ,అంబాల చక్రపాణి వేముల జగదీష్ ,మాడుగుల సంపత్ ,ఎర్ర కార్తీక్, కొయ్యడ రమేష్,పచ్చునూరి కరుణాకర్, గడిపె ప్రసాద్, గడిపె రాజు , మంచాల వెంకటస్వామి, పుల్ల రామ్ కుమార్ ,ఎడ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ కమిషన్ కు వినతి పత్రం

**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**

తేజోమై మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మర్యాల కృష్ణ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాట్ చేసిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ కమిటీ కి రాజ్యాంగ విద్యమైన ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం అధ్యక్షుడు మర్యాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ కుల గణన పూర్తికాకుండానే ఏకసభ్య కమిటీని నియమించడం మేము వ్యతిరేకిస్తున్నామని, ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగంలో 341 ఆర్టికల్ ప్రకారం దేశంలో అన్ని రాష్ట్రాల నుండి ఎస్సీ వర్గీకరణ అభిప్రాయాన్ని సేకరించి 2/3 మెజార్టీతో బిల్లు ప్రవేశపెట్టి అది ఆమోదం పొందిన తర్వాత మాత్రమే వర్గీకరణ చేయాలని వినతి పత్రంలో కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పప్పుల గోవర్ధన్, సిహెచ్. కొమ్మలు, కొండ్ర. నరసింహరావు, తండమల్ల వేణు, పోతుల సాంబయ్య, జానపట్ల యాదగిరి, బరాబరి నర్సింగరావు, పరుష బలరాం ,మర్యాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయం లో శుక్రవారం అందజేయనున్నారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ ఆఫీస్ లో ఉదయం 10:30 గంటలకు లబ్ధిదారులకు పంపిణీ ఉంటుంది. ఆధార్ కార్డులు వెంట తీసుకొని సకాలంలో హాజరుకావాలని.. గురువారంక్యాంప్ ఆఫీస్ నుంచి ఈ మేరకు ఓ ప్రకటన విడుదలైంది.



## నయా బజార్ పాఠశాలకు
# జేఐహెచ్ స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదువుకుంటున్న సుమారు 500 మంది ఇంగ్లీష్ ,ఉర్దూ మీడియం విద్యార్థులకు గురువారం జమాతే ఇస్లామీ హింద్ (జే ఐ హెచ్ ) ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ దుస్తులనూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మి మాట్లాడుతూ చదువు చదివే సమాజ అభివృద్ధికి మూలం అని అలాంటి చదువు పేదరిక అడ్డుకారాదని విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ఊరికి పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. అనంతరం ఆక్స్ ఫోర్డ్ ప్రిన్సిపాల్ జాఫర్ మతీన్ మాట్లాడుతూ నేటి బాలురే రేపటి పౌరులు ని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ప్రయోజకులు కావాలని కోరారు. విద్యార్థులు చిన్నతనం నుండి పెద్దలను గౌరవించడం పిల్లలను ప్రేమించడం అలవాటు చేసుకోవాలని అన్నారు. చివరిగా జే ఐ హెచ్ జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదువుకుంటున్న విద్యార్థులకు తమ సంస్థ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేయడం అసమానతల రూపుమాపే క్రమంలో ఒక ప్రక్రియగా అభివర్ణించారు. అన్నదానం వలె విద్య దానం తరహాలో ఈ దానం కూడా అత్యంత విలువైనదని తెలిపారు. నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థిని , విద్యార్థులు సుఖ సంతోషాలతో తమ ఉన్నత చదువులను కొనసాగించు కునేందుకు చేయుతా అందించే దిశగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మానవతా దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని ఇతరులు కూడా ఇదే విధమైన సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. మనం చేసే మంచి పనుల ద్వారా మనకు మంచే జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి , ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ , ఎజాస్ , స్టాఫ్ సెక్రటరీ సురేష్ , జమాతే ఇస్లామీ హింద్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.




## హోంమంత్రి అమిత్ షాను
# వెంటనే బర్తరఫ్ చేయాలి

- రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు
- జాంబవ వారసులం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని జాంబవవారసులం సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "జాంబవవారసులం" సభ్యుల ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన చట్టం, హక్కుల ద్వారా రాజకీయాల్లోకి ఆపై అధికారంలోకి వచ్చి మంత్రి పదవులు అనుభవిస్తూ అంబేద్కర్ నే చులకన చేసి మాట్లాడుతూ... తల్లి పాలు తాగి రొమ్ము గుద్దుతున్నారని దుయ్యబట్టారు. ఈ వ్యాఖ్యలతో మోడీ దళితుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నామని కపట నాటకాలు ఆడుతూనే తన సహచర మంత్రులతో మనువాద వ్యక్తులతో విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం పట్ల, దళితుల పట్ల బీజేపీ పార్టీకి, ఆ పార్టీ నేతలకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుందని విమర్శించారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను అవపోషన పట్టి భారత రాజ్యాంగాన్ని రచించి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందడానికి అంబేద్కర్ కారకుడయ్యాడని కొనియాడారు. ప్రపంచ దేశాలు విశ్వజ్ఞానిగా అంబేద్కర్ ను కొనియాడుతున్నారని తెలిపారు. అటువంటి అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ యావత్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హోం మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని అన్నారు. లేనియెడల దశలవారిగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మరికంటి కన్నారావు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుర్రా ఉపేంద్ర సాహు, దళిత బహుజన నాయకుడు జక్కుల రాజేష్, పెనుగూరి కోటేశ్వర రావు, ఆరెంపల అంబెద్కర్, కేదాస్ కృష్ణ, నెమలి కిషోర్, మాతంగి అనిల్, వూటుకూరి నాగేశ్వరరావు, వరకాల నాగరాజు, తోళ్ల శ్రీను, కంభంపాటి రాజారత్నం, మహిళా సంఘం నాయకురాలు మామిడాల ఝాన్సీ, కాంపాటి ప్రభుదాస్, పల్లెపొంగు విజయ్, పరిమల రాము, మట్టే నగేష్, నేలమర్రి రామారావు, తప్పెట్ల భాస్కర్, కోట జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్కట్ తో ఇల్లు దగ్ధం నష్టం

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



పెద్దమందడి మండల కేంద్రంలోని గురువారం విద్యుత్ షార్ట్ కెట్ తో గొల్ల గోపాల్ అనే వ్యక్తి ఇల్లు దగ్ధమై మంటలు చెలరేగి ఇంటి పైకప్పు సీలింగ్ కప్పుతో పాటు ఇంట్లో ఉన్న ఫర్నిచర్ మంచాలు మరియు విలువైన వస్తువులు దగ్ధం కావడంతో నాలుగు లక్షల రూపాయలు ఆస్తి నష్టమైనట్లు ఇంటి యజమాని గొల్ల గోపాల్ తెలిపారు. వెంటనే సంఘటన స్థలానికి విద్యుత్ అధికారులు చేరుకుని విద్యుత్ కనెక్షన్ తొలగించడం జరిగింది. గ్రామంలోని యువ నాయకులు వచ్చి చెల్లరేగుతున్న మంటలు అదుపు చేయడం జరిగింది. సాహసం మంటల్లో చెలరేగుతున్న ఉన్న కూడా సాహసం చేసి మాజీ జాబేజ్ ప్రాణాలకు తెగించి మంటలు ఆర్పి వేశారు. వారితో పాటు టైలర్ రవి,స్వామి,జంగం రమేష్ మరి కొందరు యువకులు పాల్గొన్నారు. ప్రభుత్వం నుండి ఆదుకోవాలని గ్రామ నాయకులు పల్లె సత్యనారాయణ తెలిపారు. సంఘటన స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి దిలీప్ రెడ్డి పరిశీలించారు. నివేదికలను తాసిల్దార్ కు అందజేస్తామని అన్నారు.

## హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో
# ఖుర్ఆన్ పిలుస్తోంది...!

- స్టాల్ నెంబరు 267లో తెలుగులో ఇస్లామ్ సాహిత్యం
- ఇస్లామ్ పై అపార్థాలు దూరం చేసే స్వామి లక్ష్మి శంకరాచార్య పుస్తకాలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**




జిహాద్.. తలాక్.. హిజాబ్.. ఇలా నిత్యం టీవీల్లో ముస్లిములకు, ఇస్లామ్ కు సంబంధించిన ఏదో ఒక అంశంపై డిబేట్లు జరుగుతూనే ఉంటాయి.. మీడియాలో చూపించేదే ప్రజలు నిజమని నమ్మేస్తారు కూడా. ప్రజల్లో ఇస్లామో ఫోబియాను ప్రచారం చేయడంలో మీడియా పాత్ర కొట్టిపారేయలేం. విమర్శ వచ్చినప్పుడే వాస్తవాలు బయటికి వస్తాయ్. మేధావులు, సత్యప్రియులు, విజ్ఞులు నిజానిజాలను తెలుసుకునేందుకు ఇస్లామ్ సాహిత్యాన్ని ఆశ్రయిస్తున్నారు. అప్పుడే కదా ఇస్లామ్ పై ఉన్న అనుమానాలు, అపోహలు నివృత్తి అవుతాయి. ఇస్లామ్ పై కమ్ముకున్న అనుమానాలను, అపార్థాలను పటాపంచలు చేసే పుస్తకాలెన్నో హైదరాబాద్ బుక్ ఫెయిర్ స్టాల్ నెంబరు 267లో కొలువుదీరి ఉన్నాయి. ఇస్లామ్ పై అపోహలు అపార్థాలను తొలగించేందుకు తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్టు గత నాలుగు దశాబ్దాలుగా సాహిత్య కృషిచేస్తోంది. ఉర్దూలో ఉన్న ఇస్లామ్ సాహిత్యాన్ని తెలుగులో ప్రచురించి తెలుగు విభిన్న వర్గాలకు వారధిగా నిలుస్తోంది. ట్రస్టు ప్రచురిస్తున్న ప్రచురణలకు అంతకంతకూ ఆదరణ పెరుగుతూనే ఉంది. ఎక్కడ పుస్తక ప్రదర్శనలు, బుక్ ఫెయిర్ లు జరిగినా తెలుగు ఇస్లామిక్ బుక్ స్టాల్ తప్పకుండా ఏర్పాటు చేస్తున్నామని తెలుగు ఇస్లామిక్ ప్రచురణల సంచాలకులు సలీమ్ అహ్మద్ ఖాన్ అంటున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో తెలుగులో ఖుర్ఆన్, ఇతర ఇస్లామిక్ పుస్తకాల అమ్మకాలు జోరందకున్నాయి. స్టాల్ నెంబరు 267లో 300కు పైగా శీర్షికలు అందుబాటులో ఉన్నాయి. ఇస్లామ్ ధర్మం శాంతి, సౌభ్రాతృత్వాన్ని, సామరస్యాన్ని ప్రబోధిస్తుందని, మంచిని పెంచి, చెడును తుంచేలా ఖుర్ఆన్ బోధనలున్నాయని ఈ స్టాల్ లో లభించే ప్రతీ పుస్తకం సాక్ష్యమిస్తుంది. అతి తక్కువ ధరలో ఈ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఆధ్యాత్మిక పుస్తకాలే కాకుండా సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఎన్నో జాడ్యాలకు ఖుర్ఆన్ సూచించే పరిష్కారాలతో కూడిన గ్రంథాలు అందుబాటులో ఉంచారు. వడ్డీ కీడు, ఇస్లామ్ లో మద్య నిషేధం, ఇస్లామ్ లో మహిళలు, ఇస్లామియ పరిభాషలో జిహాద్ అనే పుస్తకాలు అందుబాటులో ఉంచారు. ఇటీవలె కాలంలో ముహమ్మద్ ప్రవక్తపై వచ్చిన విమర్శల నేపథ్యంలో ఆయన వాస్తవ జీవితాన్ని అధ్యయనం చేసేందుకు చాలామంది ముహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పుస్తకాలను ఎక్కువగా కొంటున్నారు.

**నమాజు ఎలా చదవాలి?**

ఇస్లామ్ పై ఎంతగా విమర్శలు వస్తున్నాయో? అంతే ఎక్కువగా ఇస్లామ్ విశ్వాసాలు, సంప్రదాయాలపై అధ్యయనం జరుగుతుందన్నది పలు సర్వేలు చెబుతున్నాయ్. నమాజు చదివే పద్ధతి గురించి తెలుసుకునేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నారు. రమజాన్ లో ముస్లిములు పాటించే రోజా (ఉపవాసాల) గురించి కూడా పుస్తకాలు అడుగుతున్నారని సేల్స్ మేనేజర్ యాసీన్ తెలిపారు. పిల్లలకోసం నీతి కథల పుస్తకాలూ ఉన్నాయి. మహిళలు ఎక్కువగా హిజాబ్, పరదా పుస్తకాలు కొనుగోలు చేస్తున్నారు. పిల్లల కోసం నీతికథల పుస్తకాలు, బాలవనం, భోలా భయ్యా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

స్వామి లక్ష్మీ శంకరాచార్య పుస్తకాలు..

ఇస్లామ్ పై ఉన్న అపోహలు, అపార్థాలు తొలిగిపోవాలంటే స్వామి లక్ష్మీ శంకరాచార్య రాసిన 'ఖుర్ఆన్ జీవన కళ', 'ఇస్లామ్ ఉగ్రవాదమా ఆదర్శవాదమా' తదితర పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్టు డైరెక్టర్ సలీమ్ అహ్మద్ ఖాన్ తెలిపారు.

**ముహమ్మద్ ముజాహిద్,**
**9640622076**



## వరి కొయ్యలను కాల్చకుండా
# భూసారాన్ని పరిరక్షించుకుందాం

- వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి
- వరి కొయ్యలను, పత్తి కట్టెను కాల్చడం ద్వారా జరిగే నష్టాలపై రైతులకు అవగాహన

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

వరి కొయ్యలను, పత్తి కట్టెను పొలాలు, చేనులలో కాల్చడం వలన భూసారాన్ని కోల్పోవడంతో పాటు వాతావరణ కాలుష్యం, మనుషుల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి శిరిణ్మయి అన్నారు.వీవీ పాలెం క్లస్టర్ లో బుధవారం వరి కొయ్యలను, పత్తి కట్టెను పొలాలలో కాల్చడం వల్ల జరుగు అనర్థాలపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా శిరిణ్మయి మాట్లాడుతూ.. వానాకాలంలో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే పంటల్లో వరి, పత్తి ప్రధానమైనవి అన్నారు. సాగు చేసే పంటల్లో సుమారు 8090 శాతం పంట వ్యర్థాలు అవశేషాలు వరి, పత్తి నుండి ఉత్పత్తి అవుతున్నాయి. సుమారుగా ఒక హెక్టార్లో పండించిన వరి నుండి 67.5 టన్నులు, పత్తి నుండి 23 టన్నులు ఉత్పత్తి అవుతున్నాయి. పంటలు కోసిన 3040% వరి కొయ్యలను, 9095% పత్తి మోళ్లను కాల్చడం జరుగుతుందన్నారు

**"పంట అవశేషాలను తగలబెట్టడం వలన జరిగే నష్టాలు"**

ఒక టన్ను వరిగడ్డి కాల్చడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రియ కార్బన్ కోల్పోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1460 కిలోల కార్బన్ డయాక్సైడ్, 199 కిలోల బూడిద, 2 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలై వాయు కాలుష్యం అవుతుందన్నారు. మానవుల ఊపిరితిత్తులకు సమస్యలు కలిగించే క్యాన్సర్ కారకాలు విడుదలవడం జరుగుతుందన్నారు. మండే అవశేషాల నుండి వచ్చే వేడి నేల ఉష్ణోగ్రతను పెంచి నేలలో ఉండే ప్రయోజనకరమైన సూక్ష్మ జీవులు మరణిస్తాయన్నారు.. గ్రీన్ హౌస్ వాయువులు, ఇతర విష వాయువులు విడుదలైన వాతావరణంలో మార్పులు జరగటం అవుతుందన్నారు.పంట అవశేషాలను కాల్చకుండా పంటల నుండి వచ్చే అవశేషాలు ఏ విధంగా వినియోగించుకోవాలి. స్వల్పకాలిక వరి రకాలను ఎన్నుకోవడం ద్వారా త్వరగా కోతలు చేపట్టి పంట వ్యర్థాలను నేలలోనే కలియదున్నాలన్నారు. వరిగడ్డిని తొందరగా 15 నుండి 20 రోజులలోపు కుల్లడానికి సింగిల్ సూపర్ పాస్ఫేట్ లేదా సూక్ష్మజీవుల నుండి తయారుచేసిన పదార్థాలను ఉపయోగించి త్వరగా పంటను వేసుకోవచ్చన్నారు. కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని, పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలని, తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లడం ద్వారా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచవచ్చన్నారు. ఒక హెక్టారు పత్తి పంట నుండి సుమారుగా 2 టన్నుల అవశేషాలు ఉత్పత్తి అయితే, కాల్చడం వలన 12.4 20 కిలోల నత్రజని, 1.6 కిలోల భాస్వరం, 12.213.6 కిలోల పొటాష్ భూమికి అందకుండా వృదా అవుతుంది గనుక ప్రత్తి మోళ్లను రోటవేటర్ లేదా షెడ్డర్ తో భూమిల్లో కలియదున్నాలన్నారు .ఈ విధంగా ఎంతో విలువైన పంట అవశేషాలను తగలబెట్టకుండా వ్యవసాయంతో సద్వినియోగం చేయడం ద్వారా ఇటు భూసారం పెరిగి వాతావరణ కాలుష్యం తగ్గి, ఎరువుల మోతాదును తగ్గించుకొని, ఖర్చు తగ్గే విధంగా లాభసాటిగా మార్చుకోవాలని ఏఈఓ శిరిణ్మయి రైతు సోదరులకు వివరించారు.

## జానపద కళాకారుడు మొగిలయ్య
# మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**



వరంగల్ జిల్లా దుగ్గొండి వాసి, జానపద కళాకారుడు మొగిలయ్య మృతికి బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేసారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య గురువారం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. "బలగం" సినిమాలో మొగిలయ్య తన గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయటంతో పాటు జానపద కళారంగానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. మొగిలయ్య ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జానపద కళారంగానికి చిరస్మరణీయమైన వ్యక్తిగా మొగిలయ్య పేరు నిలిచిపోతుందని నామ పేర్కొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో
# బిజెపి కాంగ్రెస్ ను ఓడించండి

- ప్రజాశాంతి పార్టీ తో గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు
- వంద రోజుల్లో గ్రామ అభివృద్ధి
- ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో అభివృద్ధి శూన్యం
- ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్త క్యాంపియన్లు
- విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఓడించాలని, ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు కేటాయిస్తూ వంద రోజుల్లో ఆ గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. , ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దేశ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు.

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన అభివృద్ధికి దూరంగా కొనసాగుతు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, అవినీతి పాలన చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి సాగనంపారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా భద్రాచలం నుంచి ఖమ్మం దాకా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు కనిపించలేదని, దోచుకోవటం దాచుకోవటమే వారికి పనిగా మారిందని దుయ్యబట్టారు. ప్రజలపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిగులు బడ్జెట్ గా ఉన్నా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచే గ్రామ సర్పంచ్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం క్యాంప్యాన్లను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల నుంచి డబ్బును సేకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, తాగునీరు విద్యా ,వైద్యం, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ప్రజాశాంతి పార్టీని ఆదరించి పెద్ద ఎత్తున చేరికలు చేపట్టాలని డాక్టర్ కె ఏ పాల్ పిలుపునిచ్చారు.



## దరిపల్లి(డేర్) కళాశాలలో ప్రారంభమైన
# నేషనల్ క్యాడెడ్ కార్ప్స్ ఎన్సిసి శిక్షణ తరగతులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

దరిపల్లి విద్యాసంస్థలలో భాగమైన దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ కళాశాల) సత్యనారాయణపురం ఖమ్మం కళాశాలకు నేషనల్ క్యాడెడ్ కార్ప్స్ (ఎన్సిసి) కల్నల్ ఎస్.కె భద్ర కమాండింగ్ ఆఫీసర్ 11(టి) బెటాలియన్, ఎన్సిసి ఖమ్మం విభాగం వారు గురువారం కళాశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎన్సిసి విభాగం నందు ఇటీవల జరిగిన సెలక్షన్స్ లో సెలెక్ట్ అయిన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ దరిపల్లి కళాశాల ఎన్సిసి యూనిట్ నందు జాయిన్ అయినా ప్రతి విద్యార్థిని విద్యార్థి యూనిటీ మరియు డిసిప్లిన్ అలవర్చుకోవాలని తద్వారా కళాశాల కి మంచి పేరు తేవాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, అకడమిక్ ఇంచార్జ్ ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్లా, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ ప్రవీణ్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, పుల్లయ్య, సంజన, నవీన్, కళ్యాణ్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, సోమశేఖర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

## డిజిటల్ తరగతుల నిర్వహణకు

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దాతృత్వం





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఖమ్మం రాపర్తి నగర్ 1 వ డివిజన్ పరిధిలో గల మైనారిటీ జూనియర్ గురుకుల కళాశాల ఖమ్మం బాలికలు 1 లో డిజిటల్ తరగతుల సౌకర్యాన్ని అందించేందుకు ప్రత్యేక సహకారం అందించబడింది. ఈ సందర్భంగా, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబురు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, డిజిటల్ పరికరాలను విద్యార్థుల సేవలో అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆధునిక సౌకర్యం విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు, ఆధునిక సాంకేతికత ద్వారా గుణాత్మక విద్యను అందించేందుకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు. "ఇలాంటి ఆధునిక సదుపాయాలు ప్రభుత్వ కళాశాల విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అలాగే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ విద్యా రంగానికి ప్రాధాన్యం ఇచ్చి, విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు," అని చెబుతూ పాలేరు నియోజక వర్గంలో ఉన్న ప్రతీ ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చి దిద్దుతున్నారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ అఖిల మాట్లాడుతూ, ఈ డిజిటల్ పరికరాలు అందించడంలో కీలక పాత్ర పోషించిన మంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. "ఈ సదుపాయం విద్యార్థుల స్థాయి పెంచడమే కాకుండా, వారి భవిష్యత్‌కి బలమైన పునాది వేస్తుంది," అని అలాగే ఈ ప్రారంభోత్సవం విద్యార్థులకు ఉత్తేజాన్ని అందించి, వారిలో సాంకేతిక విద్యపై ఆసక్తిని పెంపొందించడానికి దోహదపడింది అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజశేఖర్, 1 వ డివిజన్ కార్పొరేటర్ తేజవత్ హుస్సేన్, అనంత రాములు, కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినులుతో పాటు ప్రిన్సిపల్ అఖిల పాల్గొన్నారు.



## సింగరేణి దినోత్సవ వేడుకల సందర్భంగా

# సత్తుపల్లిలో మహిళలకు ఆటల పోటీలు

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

సింగరేణి దినోత్సవ వేడుకలు2024 పురస్కరించుకొని సత్తుపల్లిలో మహిళల కోసం ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించారు. లేడీస్ క్లబ్ సభ్యులకు సత్తుపల్లి గెస్ట్ హౌస్‌లో, ఉద్యోగస్తుల గృహిణులకు పివి నరసింహారావు కాలనీలో ఈ పోటీలు నిర్వహించారు.పోటీల్లో విజేతలకు డిసెంబర్ 23 సోమవారం ప్రగతి వనంలో జరగనున్న సింగరేణి దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో ఎక్కువ మంది పాల్గొనాలని వారు ఆహ్వానం పలికారు .ఈ కార్యక్రమంలో ఉష ప్రహ్లాద్, చాముండేశ్వరి నరసింహారావు, విజయ సోమశేఖర్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే, సీనియర్ పీఓ జె.వి.ఆర్. ఓ.సి.కే దేవదాస్ కాలనీకి చెందిన ఉద్యోగస్తుల గృహిణులు కూడా పాల్గొనడం విశేషం.

## అంబేద్కర్ పై అమిత్ షా

# చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి

- బండి రాజు వనపర్తి మాదిగ జర్నలిస్ట్

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**



కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వనపర్తి మాదిగ జర్నలిస్టు బండి రాజు గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయని, అంబేద్కర్ ను అవమానించారని అందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అనడం ఫ్యాషన్ అయిందని వ్యాఖ్యలు చేసి అంబేద్కర్ ని అవమానించారని అన్నారు . రాజ్యాంగం అంటే గౌరవం లేదని రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే ఆలోచన ఉన్నట్టుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని భావించాల్సి ఉంటుందని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని ఆరోపించారు. దేశంలోని బహుజన బడుగు వర్గాల మనోభావాలు దెబ్బతినే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. వెంటనే ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని మాదిగ జర్నలిస్ట్ బండి రాజు డిమాండ్ చేశారు.



## కూసుమంచి లో ధ్యానోత్సవ

# విజయాన్ని కాంక్షిస్తూ ర్యాలీ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

మొదటి ప్రపంచధ్యాన దినోత్సవం డిసెంబర్ 21 పురస్కరించుకొని శ్రీరామచంద్ర మిషన్, హార్ట్ ఫుల్ నేస సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా 3రోజులు పాట యోగా, ధ్యానం శిక్షణా తరగతుల స్థానిక మెయిన్ రోడ్డు లోని ఎస్ ఆర్ బ్రదర్ ఫంక్షన్ హాల్ నందు ఈనెల డిసెంబర్ 20,21,22 శుక్ర,శని, ఆదివారలలో సాయంత్రం 5:30 నుంచి 7:00గంIIల వరకు నిర్వహిస్తున్నారు. దీనికి 15 సంIIరాలు దాటిన వారందరు ఆహ్వానితులె.అన్ని సమస్యలకు సమగ్ర ఆరోగ్యానికి పరిష్కారమైన ధ్యానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని నిర్వహక్కులు తెలియచేసారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్ల 8096689839,9581515156 సంప్రదించండి .ఈర్యాలీ కార్యక్రమంలో హార్టు ఫుల్ నేస్ సంస్థ ప్రతినిధులు టి నరసింహచారి, ఏ నరేందర్, ఎన్ కరుణాకర్, కె అనురాధ, ఎం.కవిత, పి అరుణ , వేల్లంపల్లి రాజేంద్రప్రసాద్, వేల్లంపల్లి రాధిక, పాల్గొన్నారు.

## ఈ నెల 27, 28 న

# పాత పార్సెల్ వేలం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం కొత్త బస్టాండ్ లో గల కార్గో పార్సిల్ కొరియర్ సర్వీస్ కౌంటర్లో తీసుకెళ్లని వస్తువులను వేలంపాట నిర్వహించనున్నట్లు టిజి ఎస్ఆర్టిసి ఉమ్మడి కరీంనగర్ వరంగల్ ఖమ్మం జిల్లాల లాజిస్టిక్ మేనేజర్ వి రామారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎలక్ట్రికల్ వస్తువులు, ఐరన్, ద్విచక్ర వాహన విడిభాగాలు, కంప్యూటర్ విడిభాగాలు, దుస్తులు, ప్లాస్టిక్, ఫెర్టిలైజర్స్, గృహ అవసర వస్తువులు, టైర్లు, మొదలైనవి ఉన్నవి అన్నారు వేలంపాట ఈనెల డిసెంబర్ 27, 28 న రెండు రోజులు ఖమ్మం కొత్త బస్టాండ్ కార్గో ఆవరణంలో ఉదయం 11 గంటల నుండి ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ముందస్తు డిపాజిట్ చెల్లించాల్సిన అవసరం లేదని ఈ బహిరంగ వేలంలో ఎవరైనా పాల్గొనవచ్చు అని తెలియజేశారు



## పోలీసు కుటుంబసభ్యుల

# ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పోలీసు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముఖ్యతిథిగా హాజరై సెమి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి, అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ కుటుంబాలు ప్రతి ఏడాది సెమీ క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాల నడుమ అట్టహాసంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజైన క్రిస్మస్ శాంతి, సంతోషాలకు ప్రేమ, త్యాగనిరతికి చిహ్నమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి చోట పండుగ వాతావరణం సెమీ క్రిస్టమస్ వేడుకలు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ సామరస్య విలువలను కలిగి ఉండాలని కోరారు. ఈ వేడుకల్లో పోలీస్ కుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొని ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్ధనలు, గీతాలాపనలు చేశారు. క్రిస్మస్ కేకను కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఆడ్మిన్) నరేష్ కుమార్, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, అడిషనల్ డీసీపీ (ఏఆర్) విజయబాబు, ఏసీపీలు నర్సయ్య, సాంబరాజు, శ్రీనివాసులు, ఆర్ ఐ లు కామరాజు, సాంబశివరావు, అప్పల నాయుడు, సిఐ హనూక్ , సువార్తకులు సత్యకుమార్ పాల్గొన్నారు.





## చేయని పనులను కాంగ్రెస్‌కు

# అంటగట్టడం దుర్మార్గ చర్య

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**

బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చేయని పనులను కాంగ్రెస్ కు అంటగట్టడం దుర్మార్గ చర్య అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మండిపడ్డారు.ఏ ఐ సి సి,టి పి సి సి పిలుపుమేరకు గురువారం సాయంత్రం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ అధ్యక్షతన లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వనపర్తి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలోనిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమం లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం చేసారు.ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగం ను రచించారాని గుర్తుచేసారు.అంబేద్కర్ రాజ్యాంగం రచించిన 75 ఏండ్లు గడుస్తుందన్నారు.అంబేద్కర్ ను ఒక్క కులానికి అపాదిస్తూ,బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ అవమానిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు ఖండిస్తూన్నామన్నారు. కేంద్ర మంత్రి పదవి నుంచి అమ్మిచాను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్,జిల్లా ఫిషరీస్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు యాదయ్య,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు సమ్మద్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండీ బాబా,వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు,అక్తర్ భాయ్,దళిత నాయకులు కోళ్ల వెంకటేష్,శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాముల యాదవ్ ఎక్స్ ఎంపిటిసి ఎల్ల స్వామి మండల ఉపాధ్యక్షులు విష్ణు, అశోక్ రెడ్డి, శ్రీ రంగపూర్ గ్రామ అధ్యక్షులు గోవిందు సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ సాగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బహుజన రమేష్ రామరాజు నగరాల చందు, ఇమ్రాన్, ఆంజనేయులు, నటరాజ్, చాందు తదితరులు పాల్గొన్నారు..



## హరితహారం చెట్లు నరికిన

# రైతులకు నోటీసులు

- ముగ్గురు రైతులకు జరిమానా విధించిన పంచాయతీ కార్యదర్శి రాజు..
- ప్రభుత్వ హరితహారం చెట్లు నరికితే చట్టపరమైన చర్యలు తప్పవు...!
- చెట్లను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

**మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:**

టేక్మాల్ మండల పరిధిలోని చంద్రుతాండ గ్రామ పంచాయతీలో హరితహారం చెట్లు నరికిన రైతులకు సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల క్రితం చంద్రు తండాలో హరితహారం చెట్లు నరికివేసారంటూ తెలంగాణ ముచ్చట్లు పత్రికల్లో వచ్చిన వార్త కథనాలు రావడంతో స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, హరితహారం చెట్లు నరికిన రైతులు మూడవత్ గోపి, కితావాత్ తౌర్య, బానోతు చందర్ అనే ముగ్గురు రైతులను గుర్తించారు. వారికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మరియ మండల అభివృద్ధి అధికారి విట్టల్ ఆదేశాలతో నోటీసులు జారీ వారికి 5000 రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామ పంచాయతీ పరిధిలోని చెట్లు నరికి వేసిన చోట తిరిగి వారిచే మొక్కలు నాటించి వారితోనే చెట్లను సంరక్షించే విధంగా వారి బాధ్యతనే అన్నారు. చెట్లను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని చెట్లు ఉండడంవల్ల గ్రామానికి ఎంతో అందంగా ఆహ్లదకరంగా వాటి గాలితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ప్రజలు ఎవరు కూడా చెట్లను నరికి వేయకూడదని గ్రామస్తులకు యువకులకు రైతులకు సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో హరితహారం చెట్లు ఎవరు నరికివేసిన వారిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.





## మాదిగలకు 12 శాతం

# రిజర్వేషన్ అమలు చేయాలి

- ఎంహెచ్ పిఎస్ వ్యవస్థాపకుడు మైస ఉపేందర్ మాదిగ

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

మాదిగల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు మైస ఉపేందర్ మాదిగ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హల్ లో గురువారం ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాదిగలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేపట్టాలని, ప్రతి జిల్లాలో కూడా వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు.మాదిగలు ఎస్సీ వర్గీకరణలో తీవ్రంగా నష్టపోతున్నారని, వారి హక్కులను కాపాడడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని మైస ఉపేందర్ మాదిగ స్పష్టం చేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ జరిగితేనే మాదిగల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ, ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మాదిగల హక్కులను పరిరక్షించే లక్ష్యంతో ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని మైస ఉపేందర్ కోరారు.



## టాలెంట్ స్కూల్లో బాల్య వివాహాలు,

# మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు


**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి టాలెంట్ స్కూల్లో బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాలు, ఆన్లైన్ వేధింపులు, అక్రమ రవాణా వంటి సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీలత ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. సదస్సులో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆఫీసర్ సోని, మెడికల్ డిపార్ట్మెంట్ అధికారి అనిత తదితరులు విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మంచి స్పర్శచెడు స్పర్శ, మాదక ద్రవ్యాల, బాల్య వివాహాల నష్టాలు, ఆన్లైన్ వేధింపుల ముప్పు వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ పులి శ్రీనివాసరావు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్లరోడు అడ్డుకుంటాడా?



ఈ వారంలో 'బచ్చల మల్లి' తో పాటుగా మూడు అనువాద చిత్రాలు తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. స్ట్రెయిట్ మూవీ కాబట్టి అల్లరి నరేష్ సినిమాకే ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయిక్రిస్మస్ పండుగను సినిమాలకు మంచి సీజన్ గానే భావిస్తుంటారు. ఏడాది చివర్లో వచ్చే హాలీడేస్ ను క్యాష్ చేసుకుని, న్యూ ఇయర్ లో సంక్రాంతి ఫెస్టివల్ వరకూ థియేటర్లలో సందడి చేయొచ్చని ఫిలిం మేకర్స్ ఆలోచిస్తారు. అందుకే ప్రతీ సంవత్సరం క్రిస్మస్ కు అనేక చిత్రాలను విడుదల చేస్తుంటారు. ఈసారి కూడా చాలా సినిమాలు బాక్సాఫీస్ బరిలో నిలుస్తున్నాయి. వాటిల్లో నాలుగైదు చిత్రాలు జనాల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కాకపోతే ఇవి 'పుష్ప 2'ను తట్టుకొని ఏ మేరకు వసూళ్లు రాబడతాయనేది ఆసక్తికరంగా మారింది. ఐకాన్ స్టార్ తో అట్లీ ప్రాజెక్ట్ లేనట్లే! అల్లరి నరేష్ హీరోగా నటించిన 'బచ్చల మల్లి' సినిమా డిసెంబర్ 20న విడుదల కాబోతోంది. సుబ్బు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని నిర్మాత రాజేష్ దండు నిర్మించారు. ఇదొక విలేజ్ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన మాస్ అండ్ ఎమోషనల్ డ్రామా. ఇందులో అమృత అయ్యర్ హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. రామ్ చరణ్ కు 'రంగస్థలం' ఎలాగో, అల్లరోడికి ఈ సినిమా అలాగా అని చిత్ర బృందం చెబుతోంది. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేస్తున్నారు. 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమాతో ఈ ఏడాది ఫ్లాప్ అందుకున్న అల్లరి నరేష్.. 'బచ్చల మల్లి' మూవీతో హిట్టు కొడతానని ధీమాగా ఉన్నారు. 'ఎవరి కోసం తగ్గాలి.. ఎందుకు తగ్గాలి.. ఈ క్రిస్మస్ మాత్రం మనదే' అంటూ గతంలో ఎప్పుడూ లేని విధంగా స్టేజ్ మీదనే చాలా కాన్ఫిడెంట్ గా చెప్పారు. ఈ వారం థియేటర్లలో రిలీజయ్యే స్ట్రెయిట్ తెలుగు మూవీ ఇదొక్కటే. 'రాబిన్ హుడ్', 'సారంగపాణి జాతకం' సినిమా బరిలో నుంచి తప్పుకోవడంతో అల్లరోడి మూవీకి మంచి ఛాన్స్ దక్కింది. కాకపోతే దీనికి మూడు డబ్బింగ్ చిత్రాల నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంగ్లీష్, హిందీ, తమిళ్ కంటే తెలుగు వెర్షన్ ప్రీ సేల్స్ ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇక దీంతో పాటుగా విజయ్ సేతుపతి, డైరెక్టర్ వెట్రిమారన్ కాంబోలో రూపొందిన 'విడుదల పార్ట్ 2' సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. హార్డ్ హిట్టింగ్ కంటెంట్ తో రాబోతున్నట్లు ట్రైలర్ తో అర్థమైంది. కావ్య పాప గ్లామర్ ఫీస్ట్ కన్నడ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'యూఐ' సినిమా కూడా ఈ శుక్రవారమే రిలీజ్ కాబోతోంది. తెలుగులో ఉపేంద్రకు ఎలాంటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆయన సినిమాల కోసం ఎదురు చేసే కల్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అందులోనూ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గీతా ఆర్ట్స్ సంస్థ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. ఆల్రెడీ రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ క్రేజీగా అనిపించింది. ఉపేంద్ర చేస్తున్న అగ్రెసివ్ ప్రమోషన్స్ ఈ సినిమాకి కావాల్సినంత బజ్ క్రియేట్ చేసాయి. ఇలా ఈ వారంలో 'బచ్చల మల్లి' తో పాటుగా మూడు అనువాద చిత్రాలు తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. స్ట్రెయిట్ మూవీ కాబట్టి అల్లరి నరేష్ సినిమాకే ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి.



# అంజలి గేమ్ ఛేంజర్ లుక్

**రామ్ చరణ్ డ్యూయెల్ రోల్‌లో నటించిన గేమ్ ఛేంజర్ సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో చరణ్ మొదటి సారి తండ్రి, కొడుకు పాత్రల్లో కనిపించబోతున్నాడు. తండ్రి పాత్ర పోషించిన రామ్ చరణ్‌కి జోడీగా తెలుగు అమ్మాయి అంజలి హీరోయిన్‌గా నటించగా కొడుకు రామ్ చరణ్ పాత్రకు జోడీగా కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించింది. రామ్ చరణ్ రెండు పాత్రల లుక్‌లు ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు టీజర్ ద్వారా వచ్చిన విషయం తెల్సిందే. తాజాగా అంజలి లుక్‌ను రివీల్ చేశారు. అంజలి గేమ్ ఛేంజర్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఐకాన్ స్టార్ తో అట్లీ ప్రాజెక్ట్ లేనట్లే! తెలుగు అమ్మాయి అయినా ఎక్కువగా కోలీవుడ్ సినిమాలు చేయడం ద్వారా ఈమె తమిళ ముద్దుగుమ్మ అనే పేరును సొంతం చేసుకుంది. తెలుగులో ఈమె ఇప్పటికే పలు సినిమాల్లో నటించింది. ముఖ్యంగా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, గీతాంజలి ఇంకా కొన్ని స్టార్ హీరోల సినిమాల్లోనూ నటించింది. చాలా కాలం తర్వాత యంగ్ టాలీవుడ్ స్టార్ హీరో సినిమాలో అంజలికి చోటు దక్కింది. 1970 కాలంలో తెలుగు పల్లెటూరు వ్యక్తిగా చరణ్ కనిపించగా, ఆయన భార్యగా పల్లెటూరుకి చెందిన గృహిణిగా అంజలి కనిపించబోతుంది. అందుకు తగ్గట్లుగానే చీర కట్టులో పెద్ద బొట్టుతో, జడలో పూలతో ఆకట్టుకుంది. Also Read - ఆ బ్యూటీ కెరీర్ ఇక్కడ పేరు గొప్ప ఊరు దిబ్బ! అంజలి లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజంగానే అంజలి చాలా అందంగా హుందాగా ఉంది అంటున్నారు.**

## sports స్పోర్ట్స్




# అశ్విన్ ను భర్తీ చేసేదే ఎవరు..?

15 ఏళ్ల కెరీర్.. 106 టెస్టులు.. 500 పైగా వికెట్లు.. అన్నిటికీ మించి తెలివైన క్రికెటర్.. బ్యాటింగ్ లోనూ రాణిస్తూ తన ప్రత్యేకత చాటాడు.. ఆరు సెంచరీల సాయంతో టెస్టుల్లో 3,503 పరుగులు, వన్డేల్లో 707 పరుగులు.. ఇవీ టీమ్ ఇండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఘనతలు. మొన్నటికి మొన్న బంగ్లాదేశ్ తో సిరీస్ లో బ్యాటింగ్ కు ప్పకూలగా అశ్విన్ సెంచరీతో జట్టును నిలబెట్టాడు. అలాంటి ఆల్ రౌండర్ ఇప్పుడు రిటైరయ్యాడు. ఆస్ట్రేలియాతో గులాబీ టెస్టులో ఆడిన అతడు.. మూడో టెస్టుకు జట్టులో లేడు. అయితే, ఉన్నట్లుండి రిటైర్మెంట్ ప్రకటించి.. భారత్ కు వచ్చేస్తున్నాడు. 24లో రిటైరైన 28 మంది అంతర్జాతీయ క్రికెటర్లు ఇకమీదట ఎవరిదో భారం..? 2010 నుంచి అశ్విన్ భారత టెస్టు జట్టులో రెగ్యులర్ సభ్యుడు. 106 టెస్టులు ఆడిన అతడు.. కష్ట కాలంలో ఎలాంటి బంతులు వేయాలో తెలిసినవాడు. ముఖ్యంగా స్వదేశంలో అశ్విన్ ను ఎదుర్కొనడం ఎంతటి జట్టుకైనా కష్టమే. మరిప్పుడు అతడి స్థానాన్ని భర్తీ చేసేదెవరు..? అంతేకాదు.. మరో స్పిన్నర్ రవీంద్ర జడేజా కూడా కెరీర్ చరమాంకానికి వచ్చేశాడు. అతడు ఇప్పటికే టి20ల నుంచి తప్పుకొన్నాడు. వన్డేలకు సెలక్ట్ చేయడం కష్టమే అన్నట్లుంది. కపిల్ దేవ్ తర్వాత ఇతడే వారసుడు అతడేనా? అశ్విన్ వారసత్వం అందుకోవడం మామూలు మాటలు కాదు. అటు బ్యాట్ తోనూ రాణించగలిగితేనే అతడి స్థానాన్ని భర్తీ చేయగలరు. ఈ విషయంలో సత్తా ఉన్నవాడిగా కనిపిస్తున్నాడు అశ్విన్ సొంత రాష్ట్రం తమిళనాడుకు చెందినవాడు. 17 ఏళ్ల వయసుకే టీమ్ ఇండియాలో సభ్యుడైన సుందర్ కొన్ని కారణాల వల్ల రెగ్యులర్ సభ్యుడు కాలేదు. అయితే, అశ్విన్ లానే ఆఫ్ స్పిన్నర్ కావడంతో ఇప్పుడు సుందర్ ను రెగ్యులర్ గా తీసుకునే అవకాశం ఉంది. తొలి టెస్టులో అశ్విన్ స్థానంలో అతడినే ఆడించారు కూడా. సుందర్ ను పక్కనపెట్టి రెండో టెస్టులో అశ్విన్ ను ఆడించారు. వీరిద్దరినీ కాదని మూడో టెస్టులో జడేజాను తీసుకున్నారు.



# టెస్టుల్లో నంబర్ 1 బ్యాట్స్ మన్..



.ప్రస్తుతం నంబర్ 1 టెస్టు బ్యాట్స్ మన్ అతడే క్రికెట్ లో టి20లు, వన్డేలు.. వీటిలో ఎంత ప్రతిభ చూపినా ఆటగాడిని (బ్యాట్స్ మన్ లేదా బౌలర్) మేటిగా లేదా లెజెండ్ గా పరిగణించరు.క్రికెట్ లో టి20లు, వన్డేలు.. వీటిలో ఎంత ప్రతిభ చూపినా ఆటగాడిని (బ్యాట్స్ మన్ లేదా బౌలర్) మేటిగా లేదా లెజెండ్ గా పరిగణించరు. కేవలం టెస్టుల్లో రాణిస్తేనే.. అది కూడా నిలకడగా ప్రదర్శన చేస్తేనే ఆ క్రికెటర్లను చరిత్రలో గొప్పవారిగా కీర్తిస్తారు. రికార్డు పుస్తకాల్లో చోటిస్తారు. ప్రస్తుతం టెస్టు క్రికెట్ లో అలాంటివారు నలుగురు ఉన్నారు. వారే.. విరాట్ కోహ్లి (భారత్), జో రూట్ (ఇంగ్లండ్), స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా), కేన్ విలియమ్సన్ (న్యూజిలాండ్). వీరంతా వేర్వేరు దేశాలకు చెందినవారు కావడం ఓ విషయమైతే.. 2008 అండర్19 ప్రపంచ కప్ లో తమ తమ దేశాలకు ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత జాతీయ జట్లకు ఎంపికై ప్రపంచంలోనే అగ్రశ్రేణి ఆటగాళ్లుగా ఎదిగారు. అందుకనే వీరిని ఫ్యాబ్ 4గా కొనియాడుతుంటారు. అయితే, వీరిలో టాప్ ఎవరో చెప్పడం కష్టం.పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజామ్, శ్రీలంక నయా సంచలనం కమిందు మెండిస్, టీమ్ ఇండియా యువ కెరటం యశస్వి జైశ్వాల్.. ప్రపంచ క్రికెట్ లో టాప్ బ్యాట్స్ మన్ గా ఉన్నవారు వీరు. అయితే, వీరందరికంటే మొనగాడు ఒకడున్నాడు. అతడే ఇంగ్లండ్ మిడిలార్డర్ బ్యాటర్ హ్యారీ బ్రూక్. ఈ విషయాన్ని చెప్పింది కూడా జో రూట్ కావడం గమనార్హం. 23 టెస్టులు 8 శతకాలు.. బ్రూక్ వయసు 25. మూడేళ్ల కిందట అరంగేట్రం చేసిన అతడు ఇప్పటివరకు 23 టెస్టులు ఆడాడు. వీటిలో 8 సెంచరీలు కొట్టాడు. తాజాగా న్యూజిలాండ్ తో టెస్టు సిరీస్ లో వరుసగా రెండు మ్యాచ్ లలో సెంచరీలు బాదాడు. మూడేళ్లలో 23 మ్యాచ్ ల్లోనే 8 శతకాలు సాధించడం విశేషం. న్యూజిలాండ్ తో క్లిష్ట పరిస్థితుల్లో బ్యాటింగ్ కు దిగిన అతడు తొలి టెస్టులో భారీ శతకం (171; 191 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్ లు) బాదాడు. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్ లో 123 (115 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్ లు) చేశాడు. రెండో ఇన్నింగ్స్ లో హాఫ్ సెంచరీ (55) కొట్టాడు. 24లో రిటైరైన 28 మంది అంతర్జాతీయ క్రికెటర్లు టెస్టుల్లో నంబర్ వన్ దిశగా.. త్వరలో బ్రూక్ (854 పాయింట్లు) ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ లో టాప్ నకు చేరువగా ఉన్నాడు. జో రూట్ (895 పాయింట్లు) మొదటిస్థానంలో ఉన్నాడు. బ్రూక్ 23 టెస్టుల్లోనే 61.62 సగటుతో 2,280 పరుగులు చేయడం గమనార్హం. దీంతోనే బ్రూక్ ను నంబర్ వన్ అంటున్నాడు రూట్.. ఒత్తిడిని తట్టుకొని ఆడతాడని.. మైదానంలో అన్నివైపులా షాట్లు కొడతాడని.. అతడి తల మీదుగా స్కూప్ షాట్ తో సాధించే సిక్స్ అద్భుతం అని కొనియాడాడు. మరోవైపు రూట్ కూడా సూపర్ ఫామ్ లో ఉన్నాడు. 151 టెస్టుల్లో 12,886 పరుగులు చేశాడు. టాప్ రన్ స్కోరర్స్ జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు. మరో 492 పరుగులు చేస్తే పాంటింగ్ (13378), కలిస్ (13289), ద్రవిడ్ (13288)ను దాటేస్తారు. సచిన్ (15,921)ను అందుకోవడం మాత్రం కష్టమే అని చెప్పారు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in